5 3.55

వాలుగు పేజీలు వి. పి. 0—1—0

గోలకొండ పత్రిక

తెలంగాణము నుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

హైదరాబాద్ 5—3—55 శనివారం

గోలకొండ పత్రిక
సంవత్సరం చందా వి.పి. రు. 25—0—0
ఆరుమాసముల చందా „ 13—0—0
మూడు మాసముల „ 6—12—0
మూడు మాసములకు తక్కువ చందా తీసికొనబడదు
మేనేజరు
గోలకొండ పత్రిక

స్థాపితము 1925 రిజిస్టర్ నెం. 45 | సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఎ. | సంపుటము 8 సంచిక 52

అన్ని నొప్పులకు
అమృతాంజనము
60 సంవత్సరముల సేవచే పేరొందినది!
అమృతాంజన్ లిమిటెడ్
బొంబాయి మద్రాసు కలకత్తా

1955-56 హైద్రాబాద్ రాష్ట్ర బడ్జెట్‌లో 261 లక్షల తరుగు

కొత్తపన్నులద్వారా 40 లక్షల రాబడికి సూచనలు

హయిద్రాబాద్, మార్చి 4

ఈవేళ రాష్ట్ర శాసనసభలో ఆర్థికమంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్ 1955 56 నకు రు. 261 లక్షల తరుగు బడ్జెట్ ప్రవేశపెట్టారు.

నేడు ప్రవేశపెట్టబడిన బడ్జెట్‌లోటును 40 లక్షల వరకు భర్తీ చేయడానికి క్రొత్తపన్నులు తలపెట్టబడ్డాయి ఈ బడ్జెట్‌లో ఆదాయం రు 3061 84 లక్షలు, ఖర్చు రు. 3282 84 లక్షలుగా చూపబడింది. 1954-55 బడ్జెట్‌లో ఆదాయం 2796 41 లక్షలు, వ్యయం 2902 00 లక్షలు ఉండగా రివైజ్డ్ ఎస్టిమేట్ ప్రకారం ఆదాయం 2885.20 లక్షలు, వ్యయం 3038 69 లక్షలుగా ప్రవేశపెటబడింది.

క్రొత్త బడ్జెటులో విద్యాశాఖకు 6 09 కోట్లు కేటాయింపబడింది [నేడు కటి బడ్జెటుకన్న 18 శాతం ఎక్కువ] ఈ హెచ్చులో 19 లక్షలు సాధారణ ఖర్చు పెరుగుదల మిగిలిన 74 లక్షలు విద్యాభివృద్ధిస్కీములకొరకును, వైద్యశాఖకు వెచ్చకటికన్న 3 లక్షలుపెంచి 2 22 కోట్లు ఏర్పాటయింది ఆయుర్వేదశాఖకు 5 లక్షలు, పశు వైద్యశాఖకు 3 5 లక్షలు, సహకారశాఖకు 2 లక్షలు కేటాయింపబడ్డాయి గ్రామాలలో స్థానికస్వపరిపాలనాభివృద్ధికొరకు 1 కోటి ఖర్చుపాయలు ఏర్పాటయ్యాయి కమ్యూనిటీ అభివృద్ధికార్యక్రమాలకొరకు 2430 లక్షలు కేటాయింపు జరిగింది

బడ్జెట్లో ఓపెనింగ్ బ్యాలెన్స్ 58 34 కోట్లు, ప్రాబబుల్ 62 05 కోట్లు, నగదు బ్యాలెన్స్ రు 4 13 కోట్లు ఉంది

క్రొత్త పన్నులు

ఆర్థికమంత్రి వినాయకరావు విద్యాలంకార్ నేడు బడ్జెటుప్రతిపాదనలు ఎల్లలుతుండి పన్నుల ఆదాయంపెంచడం, అప్పులు తీసుకోవడం ద్వారా లోటు భర్తీ చేయబడుతుందని, కాని తుదకిది ఎల్లకాలము అనుసరించేటి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పరిస్థితి లేదనీ, కాబట్టి క్రొత్త పన్నులు తీసుకోవలసి వచ్చిందనీ పేర్కొన్నారు పన్నుల విచారణా సంఘం సిఫారసులు పరిశీలించబడకపోయినా ఏడాదికి 40 లక్షలు వచ్చేటట్లు ఇప్పటి పన్నులలో కొద్దిమార్పు తీసుకొట్టబడినది ఇవి చేనేత లీక్కర్, విదేశీ సారాయి, గంజాయి నల్లమందులపై అక్కరం పన్ను, మోటారువాహనాల పన్నులో 20 శాతంహెచ్చింపు, ఎక్సయిజ్, ఫారెస్టు కంట్రాక్టర్లు ప్రభుత్వానికి కట్టే రుజ్జులో రూపాయికి అణాచొప్పున అభివృద్ధిపన్ను, హైదరాబాదు స్టాంపులచట్టం, హైద్రాబాదు కోర్టుఫీజుల్లో చెందిన అనేక వివరాలు రాంగుల వివరణ

పోలీసిక్కా ఉపసంహరణ

1953 ఏప్రిల్ 1 నాటికి 42 13 కోట్ల చెలామణిలోఉన్న పోలీసిక్కా ఇప్పుడు 7.06 కోట్లవరకు మాత్రమే ఉందనీ దీనిలో చాలా మొత్తము బ్యాంకులవద్దనే ఉందనీ, నేడార్థిక మంత్రి తనబడ్జెటు ప్రసంగంలో తెలిపారు

బడ్జెటులో తరుగుదలమాని రాష్ట్రార్థికస్థితి చాల బలహీనంగాఉందనీ తలపోయరాదనీ, రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, నిరుద్యోగసమస్యలు వ్యవసాయ పారిశ్రామికాభివృద్ధి ఈ తరుగుదల వల్ల వక్రంకాలవనీ ఆర్థికమంత్రి అన్నారు లాభాల్లో సంగంలో నూదింపబడినట్లు బజ్జుండికి సాధారణసౌకర్యాలు ప్రాథమిక సౌకర్యాలు కల్పించవలసినబాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది కాని పన్నుల పరిస్థితి మాత్రం మారలేదు ప్రజలు కూడా పన్నులు సుస్థిరంచారు గాని కొన్ని తరుగుదలలు గుర్తించలేదు అని ఆయన పేర్కొన్నారు.

ఆర్థికమంత్రి ప్రసంగం

రాష్ట్ర బడ్జెటును ప్రవేశపెడుతూ నేడార్థికమంత్రి శ్రీ విద్యాలంకార్ ఇలా ప్రసంగించారు:

"కేంద్రానికిఅమ్మిన రాష్ట్రంయొక్క నిల్వలకు లోటు 2 కోట్లకూ పాయలు ఇస్తుందన్న లెక్కపై ఈఏడాది నగదుబ్యాలన్స్ 4 13 కోట్లు ఉండని అంచనావేయబడింది మిగిలిన 2 13 (నగదుబ్యాలన్సు) కోట్లలో 1 42 కోట్లు ఇంకా లండన్ బ్యాంకులలో ఇరుకున పడిఉన్నాయి కాగా చేతిమీదున్న నగదునిల్వ 71 లక్షలు ఇదే 1955-56 బడ్జెటుకు ఓపెనింగ్ బ్యాలెన్సు కాగలదు ఇక రిజర్వుబ్యాంకు, ట్రేజరీలకు చూపవలసిన కనీసపుగడు నిల్వలు 60 లక్షలు, రెవెన్యూలోటు 2 21 కోట్లు ఇరిగేషన్, పవర్ ప్రాజెక్టులు, భవనాలు, రోడ్లు మున్నగు నిర్మాణ కార్యక్రమాలకు 12 54 కోట్లు, అభివృద్ధిరథ నిత్తనాలు, ఆయిల్ ఇంజనులు మున్నగువాటికి కక్కావీ అప్పులకై 60 లక్షలు, సింగరేణి కాలరీలకు అప్పు 20 లక్షలు మునకు లభించాల్సిఉంటుంది తదుపరిగా మునకు కావాలసినిధి మొత్తం ధనం 16 35 కోట్లు దీనిలో 12 42 కోట్లు ఇస్తానన్నది కేంద్రం ఇచ్చే ఈ డబ్బు పంచవర్ష ప్రణాళికలోని నిర్మాణ కార్యక్రమాలకు 6 కోట్లు గ్రామాలలో విద్యుచ్ఛక్తి స్కీముకు 4 7 లక్షలు, పారిశ్రామిక గృహనిర్మాణ స్కీముకు 55 లక్షలు తక్కువ ఆదాయపు వర్గాలకు ఇళ్ళ నిర్మాణ స్కీముకు 1 కోటి, కమ్యూనిటీ ప్రాజెక్టులు జాతీయవిస్తరణ సర్వీసుల కింద అప్పుగా 80 లక్షలు, పట్టణ నీటి సరఫరా స్కీములకు 23 లక్షలు, ఇతరాంశాల్లో ఇరిగేషన్ స్కీంలకు 1 49 కోట్లు కేటాయింపబడింది. ఇక గాక వచ్చేయేడు అక్కరంధరకు చెందిన 60 లక్షల వస్తాయుతుంగున్నాం ఇప్పటి నగదుబ్యాలన్సు, యీమొత్తాలన్నీ కలిపితే క్లోసింగ్ బ్యాలన్స్ 13 73 కోట్లు కాగలదు అయితే 2 62 కోట్ల లోటు ఉంటుంది ఇందులో చాదాపు 40 లక్షలవరకు క్రొత్త పన్నులవల్ల లభిస్తే సరిపడుతుంది 2 21 కోట్లన్నమాట

అక్కరంపన్ను వివాదం

అక్కరంపన్ను విషయంలో ప్రభుత్వానికి వర్తకులకుండి తగినంత సహకారం లభించడం లేదని అనవలసి వస్తున్నది ముఖ్యంగా ఆహార ధాన్యాలపై అక్కరంపన్ను విషయంలో యీ సహకారంలేమి మరింతగా ఉంది ఎనుముతి సుంకాలు, ఎనుముతి సర్ చార్జి రద్దుచేయబడినప్పటికి 1954 అక్టోబరు నుండి 1955 మార్చివరకు ఆరు నెలల్లో ఆహార ధాన్యాలపై అక్కరంపన్ను 75 లక్షలు రావలసి ఉంది కాని జనవరి ఆఖరువరకు 3 లక్షలు మాత్రంవసూలు చేయబడింది ఇది చాలా విచారించవలసిన అంశం

ప్రభుత్వం వర్తక ప్రతినిధులను అనేకసార్లు కలిసి వారికష్టనష్టాలను పరిశీలించింది రూపాయి కాయ పైనల చొప్పున ప్రస్తుతపు బహుముఖ అక్కరం పన్నుగాక ఏక ముఖంగా ఆహార ధాన్యాలపై పన్నువసూలు చేయాల్సి వారికోరిక ఈనాడు ఆదాయం తగ్గుదల ఏమాత్రం భరించదగినది కాబట్టి ఆదాయం తగ్గుదల లేకుండా సాధ్యమైనంతవరకు ఏకముఖ అక్కరంపన్ను మున స్థానిక పరిస్థితులకు ఎంతవరకు అనుకూలిస్తుందో ఆలోచిస్తున్నాము ఎట్టి హామీనను చేయలేకగాని సాధ్యమైనంతవరకు ఏకముఖ అక్కరంపన్ను వసూళ్ళకు తాము లోబడాయి, మైసూరు ప్రభుత్వాలు ఏర్పాటుచేసిన కమిటీలేగాక పన్నులవిచారణాసంఘం కూడా బహుముఖ అక్కరం పన్నుకు అంగీకరించాయి అక్కరంపన్ను మున ఆదాయంలో మూడోవంతుస్థానాన్ని ఆక్రమిస్తుంది అక్కరంపన్ను అధికారుల నిర్ణయాలను వ్యతిరేకంగా పెట్టుకొని దరఖాస్తుల విచారణకు నేడు ఒక అప్పిలేట్ ట్రిబ్యూనల్‌ను ఏర్పాటు చేయజూస్తున్నాము ఉత్పత్తిదారులు, కొనుగోలుదారులు మున్యాయిండి రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి ప్రధానాంశంగా ఉండే వర్తకవర్గం దేశాభివృద్ధిలాగు గురించి తమ విధ్యుక్తధర్మము నిర్వహించగలదని ఆశిస్తున్నాము.

అభివృద్ధి వ్యయం

ప్రజల జీవన స్థితిగతుల అభివృద్ధి పరచడానికి జాగ్రత్త ప్లానింగ్ అవసరం ప్రతిపంచవర్ష ప్రణాళిక ఆహార పారిశ్రామికరంగంలో అభివృద్ధిసాధించింది రెండో ప్రణాళిక చిన్నపరిశ్రమలకు ప్రాముఖ్యం ఇస్తుంది

రాష్ట్రంలో సాంఘిక సేవా ప్రగతి కూడా గణనీయంగా ఉంది పాఠశాలలు, కమ్యూనిటీ ప్రాజెక్టులు, అభివృద్ధి పథకాలు, పంచాయతీలు ఏర్పాటు మున్నగునవన్నీ చేపట్టబడ్డాయి అభివృద్ధిపథములకిందవ్యయంకూడా పెరుగుతున్నది.

ఈ పద్దు క్రింద ఈ బడ్జెట్‌లో 12 14 కోట్లుంది. ఇదిగాక తక్కావీలు, గృహనిర్మాణ ఋణాలు, పారిశ్రామికాభివృద్ధికి 3.67 కోట్లుంద బడింది రెవెన్యూ కాపిటల్, అన్నిమున్నగు అన్ని విభాగాలకింద అభివృద్ధిపథములకు యీబడ్జెట్‌లో మొత్తం 33 51 కోట్లు కేటాయింపు జరిగింది. ఈవత్సరాన్నీ సాగాలంటే ఆర్థికస్థితిని గమనించి ప్రజలు తరువాతనాన్ని జాతీయ ఋణానికి ఇవ్వాలి ప్రభుత్వము ఆర్థికసోపత కల్పించాలి"

బడ్జెట్‌లో ఇతరాంశాలు

రిజర్వుబ్యాంకుకు రాష్ట్రం 77 కోట్లు ఇవ్వవలసి ఉంది

ఆరున్నరశాతం వడ్డీపై (సరిగాచెల్లిస్తే అరశాతం రిబేటుంటుంది) రాష్ట్రములో వివిధ పరిశ్రమలకు రాష్ట్రపభుత్వానికి ఫైనాన్స్ కార్పొరేషన్ (2 కోట్ల పెట్టుబడి) ఇప్పటికి 43 72 లక్షలు అప్పులిచ్చింది.

చెరువుకట్ట నిర్మాణానికి 56 లక్షలు యీఇళ్ళలో నీరు, మురుగుకాల్వలు, విద్యుచ్ఛక్తి సప్లయిలకు 43 లక్షల కేటాయింపబడ్డాయి మరో 11 కోట్లతో ఇళ్ళ నిర్మాణానికి స్కీములున్నాయి

సప్లిమెంటరీ అప్రాప్రియేషన్ బిల్లు ఆమోదం

హైదరాబాద్, మార్చి 4

శాసనసభలో ఆమోదించబడిన రు 17827464 సప్లిమెంటరీ డిమాండ్ల విషయంలో కాన్సాలిడేటెడ్ నిధినుండి ద్రవ్యం వినియోగించడానికిగాను నేడు రాష్ట్రశాసనసభ సప్లిమెంటరీఅప్రాప్రియేషన్ బిల్లును ఆమోదించింది

బోధన్ ఫ్యాక్టరీ వాయిదా తీర్మానం త్రోసివేత

ఈవేళ అసెంబ్లీలో వెంకటేశం (పి ఎస్ పి) బోధన్ వర్కర్ఫ్యాక్టరీలోని 20 శాతం మంది వర్కర్లను పోలీసులు తీసివేస్తున్నారనీ సాయుధ పోలీసులు ఫ్యాక్టరీలో కవాతులుచేస్తున్నారనీ యీ విషయం చర్చించాలనీ తెచ్చిన వాయిదాతీర్మానాన్ని స్పీకర్ శ్రీ వైద్యా త్రోసివేశారు బడ్జెట్‌పై చర్చలో యీవిషయంకూడా తేవచ్చునని ఆయన అన్నారు.

ప్రివెంటివ్ డిటెన్షన్ లోనివారు

నందికొండ ప్రాజెక్టు కావాలి తమ ఆర్థిక కేంద్రాన్ని అర్థించడం జరిగింది

పూర్వం జాబితా ప్రభుత్వ ప్రణాళికలో కొన్ని అనుమానాలవల్ల చేర్చబడలేదు దీని ప్రాథమిక వ్యయంకై 10 లక్షలు కేటాయింపబడ్డాయి మూసీ ప్రాజెక్టుకై 60 లక్షలు కేటాయింపబడ్డాయి గోదావరీ లోయ బహుళార్థసాధక స్కీముకు 69 లక్షలు పవర్ స్టేషన్, ట్రాన్స్‌మిషన్ లైన్లకు 74 లక్షలు ఏర్పాటయ్యాయి తుంగభద్రా హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము యంత్రాలకై 87 లక్షలు, సివిల్ పనులకు 8 లక్షలు కేటాయింపైనాయి లాతూర్, హింగోలీ, ఉస్మానాబాద్, కాందూర్, మెదక్, ఎల్లారెడ్డి ఆదిలాబాద్, నిర్మల్, నల్గొండ, భువనగిరి గ్రామాల్లో విద్యుచ్ఛక్తి పథకాలకై కేంద్రం 47 లక్షల అప్పు కేటాయించింది.

(యు పి ఐ ఎన్ ఎస్)

ప్రివెంటివ్ డిటెన్షన్ నిర్బంధంలో ఉన్నవారు దేశం 124 మంది ఉన్నారని మార్చి 5 న వెల్వడే ఇండియా గెజెట్‌లో ప్రచురించబడింది

ఈ నిర్బంధితులు హైదరాబాద్‌లో ముగ్గురున్నారు అన్నిరాష్ట్రాలకన్న అధిక సంఖ్య-51-బొంబాయి రాష్ట్రములో ఉన్నట్లు తేలింది ఈ లెక్కలు 1954 డిశంబరు 31 నాటికి తేలినవి.

ఆంధ్ర రాజ్యానికి వరప్రసాదం

ఉద్యోగవ్యవస్థ పైశిష్ట్యాన్ని గూర్చి శ్రీ నందూరి బంగారయ్యగారి ప్రసంగం

హయిదరాబాద్, మార్చి 4

"ఆంధ్రులు భారతంలోని ఉద్యోగ పర్వము పైశిష్ట్యాన్ని ఒక వరప్రసాదం. నవీనరాజకీయ ప్రసంగాలు, రాయబారాలస్థానాలు, సామ్రాజ్యము తగ్గిన ఉత్తరపు పైశిష్ట్యం ఉద్యోగపర్వమందు పరిస్ఫుటముగా ఉంది అనుభావసిద్ధితో తాదాత్మ్య నిర్లిప్తతలతో మహాకవిత్వ దీక్షతో సంతరించుకొని రచన కావించిన తిక్కన ఉద్యోగపర్వాన్ని భారతానికి మకుటాయమానం కావించాడు" అని ఈ వేళ ఉద్యోగపర్వాన్ని గురించి ప్రసంగిస్తూ ఆంధ్రభారతి మహోత్సవాల్లో శ్రీ నందూరి బంగారయ్యగారన్నారు

నేటిసభకు శ్రీ తిరుమల వేంకటశేషయ్యగారధ్యక్షత వహించారు తిక్కనపారమార్థ్యచింతనతో శాశ్వతశేషాన్ని రచించాడనీ, మహాకావ్యము గనుక అది శాస్త్రవస్తువు, మనుష్యవస్థకు మధ్యగతమయిన చిరంతనాంశాన్నివ్వగల యోగస్థితిని ప్రతిబింబించ గలుగుతున్నదనీ ఆయన పేర్కొన్నారు.

శ్రీ నందూరి బంగారయ్యగారు ఉద్యోగపర్వ వైశిష్ట్యాన్ని సోదాహరణంగా విపులీకరించారు యిందులో కథాసూత్రి చాలతక్కువఅనీ అయినప్పటికీ కావ్యకార పరంపరల్లో పునరుక్తి రాకుండా, రసలోపంలేకుండా ఉత్తమరుయిన రససిద్ధి లిగించగలశాలిని నిర్వరచడమే ఈపర్వ ప్రాధాన్యతని ఆయన అన్నారు. ముఖ్యంగా ఈపర్వములో బహిరంగసన్నివేశాలు, గోష్ఠి సన్నివేశాలు, సాధారణచర్చలు అనుమూడు విధాలుగా రచనసాగించినదనీ ఈ ఘట్టాలన్నీ కూడా పాత్రోచితము సమయోచితమైన నాటకీయము, వాగ్వైచిత్రితో రంజిల్లాయనీ, ఉత్తమ రాజకీయోపన్యాస ధోరణులు, పాత్రవ్యక్తీకరణలు, అనవద్యశైలి మందు ముప్పేటగానడిచిందనీ శ్రీ బంగారయ్యగారు అనేకోదాహరణలతో తెలియజేశారు

కేవలం ఆంధ్రభారత మహోత్సవాల వాల్లవనాలిసభకు శ్రీ కొండవల్లి వెంకటరంగనంగారు అధ్యక్షతవహిస్తారు శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు పరాటపర్వం గురించి ప్రసంగిస్తారు

(స్వ వి)

మరో 15 స్థానాల్లో కాంగ్రెస్ విజయం

గుడ్డిలో మెల్లన్నట్లు గన్నవరంలో బచ్చలపల్లి సుందరయ్యగారి గెలుపు

కర్నూలు, మార్చి 4

ఇప్పటికి 132 స్థానాల ఫలితాలు వెల్లడై వ్యాకాంగ్రెస్‌కు 97 స్థానాలు లభించాయి

ఆంధ్ర ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టి ఘోర పరాజయ చరితరుందు గుడ్డిలో వెల్ల అన్నట్లుగా యీవేళ ఒకే ఒక సీటు గన్నవరం నియోజకవర్గమునుండి 821 ఓట్ల మెజార్టీతో కమ్యూనిస్టు అగ్రనాయకుడు రాష్ట్రశాసనసభ సభ్యుడు శ్రీ బచ్చలపల్లి సుందరయ్య గెలుపొందారు నేటి ఫలితాలలో మరో విశేషం తిరుపూరునుండి కమ్యూనిస్టయిన కుమారుడు వేట రామారావు కాంగ్రెసు అభ్యర్థిగా తండ్రి వేట బాపయ్య ఓడించారు వేమూరునుండి ఎ పి-సి-సి కార్యదర్శి శ్రీ కల్లూరి చంద్రమౌళి కూడా విజయంపొందారు- శ్రీ వేముల కూర్మయ్య కూడా 9 వేల ఓట్ల మెజార్టీతో ఎన్నికైనట్లు తాజావార్త-

నేడు శృంగవరపు కోట స్వతంత్ర నియోజక వర్గము రెండు సీట్లూ పి ఎస్ పి కైవశమైంది ఇప్పటివరకూకూడా కాంగ్రెసు, కమ్యూనిస్టులకు పట్టుగా కూటిఉన్న ఏ ని సోజక వరములూ కూడా కాంగ్రెసు ఓడిపోవే పక్షం అంశం గమనింపదగి ఉంది

సుందరయ్య విజయవాడ ప్రయాణం

రాజ్యసభ సభ్యుడు శ్రీసుందరయ్య నేడు తన విజయాన్ని గురించి విని న్యూఢిల్లీనేరిన 24 గంటల్లోనే తిరిగి విజయవాడకు బయలుదేరారు ఆయన నభజయఘోషతో మాదాపుశిగా మంతనాలు జరిపారు కూడా ఇప్పుడు సుందరయ్య రాజ్యసభకుండి రాజీనామా చేస్తారా లేక అసెంబ్లీకి రాజీనామా చేస్తారా తేల్చవలసి ఉంది ఈ విషయాన్ని ఆయన విజయవాడలోని పార్టి నాయకులతో చర్చించి తేల్చవలసి బయలుదేరారు శ్రీసుందరయ్య రాజ్యసభ సీటుకు రాజీనామాయిస్తే అసీటు కాంగ్రెసుకు లభించడమే భావిమైన పక్షమైతే కూడా ఆయన రాష్ట్రములో నిలదీయాలనే ఆశయంతో రాజ్యసభ సీటుకే పట్టుకోగలరని భావించబడుతున్నది ఢిల్లీలో కూడా కమ్యూనిస్టు కేంద్ర కార్యాలయము వారు ఆంధ్రఎన్నికల్లో తమ పార్టీటికటు గుర్తించినా తిరుగుపడిన ఓట్లు గత జనరల్ ఎన్నికల్లో ఓట్లకన్నా తక్కువ మాత్రం కావు అని చెప్పుకొని సంతృప్తిస్తున్నారు

వచ్చే వారములో ఆంధ్ర అగ్రనాయకులు విజయవాడలో చేరి తమ పార్టి ఓటమిపై చర్చుజరిపి పొలిట్‌బ్యూరోకు నివేదిక అందజేస్తారు

ఫలితాలు వివరాలు

నేటిరాత్రి 3 30 గంటల వరకు వెలువడిన ఫలితాల వివరాలిలా ఉన్నాయి:

వ్యాకాంగ్రెస్ ఫ్రంట్ 97, ప్రజాసోషలిస్టుపార్టీ 10, కమ్యూనిస్టు పార్టీ 7, స్వతంత్రులు 18 మొత్తం వెల్లడయిన ఫలితాలు 132 అనగా మరో 2 స్థానాలు నంపాదిస్తే వ్యాకాంగ్రెసు నమ్రగమయిన మెజార్టీ లభిస్తుందన్న మాట

ఇక నియోజక వర్గాలవారీగా ఫలితాలు

పిఠంగిపురం శ్రీ బ్రహ్మానందరెడ్డి (కాం) 26572, పైరామిరుడ్డి [కమ్యూ] 16801, శ్రీ కన్నయ్య [స్వ] 1109

విజయకొండ ఎస్ గోవిందరాజులు (కాం) 20525 పి వి శివయ్య (కమ్యూ) 19336 (మాజీ ఎం ఎల్ ఏ)

అనంతపురం అంజాగిరెడ్డి (కాం) 21970, పై. నదాలేవం (కమ్యూ) 14316, జి ఎం చిదంబరయ్య (జన), 719, బి లక్ష్మయ్య (స్వ) 617, చివరి ఇరువురు డిపాజిట్లు పోయాయి.

అనకాపల్లి బి అప్పారావు (కాం. ఎల్ పి) 9957, శ్రీ గోవిందరావు (కమ్యూ) 19304 (మాజీ ఎం ఎల్ ఏ), పి ఆదినారాయణ నాయుడు (స్వ 684 (డిపాజిట్ పోయింది)

నన్నవరం పి సుందరయ్య (కమ్యూ 22570, బి సీతారామయ్య (కాం) 21754, ఆర్ ఏకాంబరం (స్వ) 1083 (డిపాజిట్ వీగింది)

ఎర్రగొండి పాలెం ఎస్ కె కటయ్య (కాం) 12323, ఆర్, చెంచయ్య (కమ్యూ) 9755, కె రామిరెడ్డి (స్వ) 7712

రాజకృష్ణరాజాపేట రంగనాథ ముదలియార్ (స్వ) 18503, పి వి సుందర వరదరాజులు (స్వ) 9392 కె, వరదాచారి (కాం) 6899 (మాజీ ఎం ఎల్ ఏ)

శృంగవరపు కోట పి వి సోమయాజులు (పి ఎస్ పి) జనరల్ సీటు 19771, జి వి అప్పారావు (స్వ) 15992 కె వి రామశేషం (కాం) 8469 ఎస్ పైడిశెట్టి (స్వ) 3870, జి రామునాయుడు (పి ఎస్.పి) రిజర్వుడ్ సీటు 18835, కె వీరన్న పాడల్ (కాం) 7086.

వేమూరు కె చంద్రమౌళి (కాం) 33137, జి.పుల్లారెడ్డి (కమ్యూ) 15709

పులిచెంచల పి. భానిరెడ్డి (కాం) 25850, జి పుల్లారెడ్డి (కమ్యూ) 13903

కందుకూరు: డి కొండయ్య (కాం) 21506, ఆర్ వెంకయ్య (కమ్యూ 14407 ఆర్ సుబ్బారావు [స్వ] 1518. [డిపాజిట్ పోయింది)

గొరంట్ల పి వెంకట రమణప్ప [కాం] 12699, జి వి శంకరరెడ్డి [కమ్యూ] 11201, డి వెంకటరంగారెడ్డి [స్వ] 3880

ఉదయగిరి షేక్ మౌలాసాహెబ్ [కాం] 8440, కె సుబ్రహ్మణ్యరెడ్డి [కమ్యూ] 7868, ఎ. రామిరెడ్డి [పి ఎస్ పి] 1655, ఎస్ వెంకటనరసయ్య [స్వ] 1978 కె వెంకటరంగం [స్వ] 2570.

తిరుపూరు వేట బాపయ్య [కాం] 21861, వేట రామారావు [కమ్యూ] 19031 [యు పి ఐ.]

కోస్తా దీవులనుపదల డానికిచాంగ్‌వీరాకరణ

తైపె, మార్చి 4

క్విమోయ్, మాట్సూ కోస్తాదీవులను పోరాక తాను కమ్యూనిస్టుల కిచ్చివేయనని అవసరమైతే యుద్ధమే చేస్తానని మార్షల్ చాంగ్‌కైషేక్ అమెరికా స్టేట్ కార్యదర్శి డల్లస్‌తో సంప్రదింపుల్లో తన నిశ్చితాభిప్రాయాన్ని తెలిపాడు నిన్నడల్లస్, చాంగ్‌లు మూడు గంటలు రహస్యంగా మాట్లాడారు ఇంకేమాత్రం చాంగ్ సేవలు అవసరం పారంభించినా కమ్యూనిస్టుదురాక్రమణను అడ్డుకోవాలనే కాగలదని ఫార్మోజా ప్రాంతంలో తాత్కాలిక యుద్ధ విరమణకై కమ్యూనిస్టులతో సంప్రదింపులకు యీ క్విమోయ్, మాట్సూ దీవులు ఇచ్చివేస్తే అగ్నేయాశియాలో కమ్యూనిజం విస్తరణకు 10 లక్షల కమ్యూనిస్టు సేనలకు స్వేచ్ఛ ప్రసాదించినట్లే కాగలదని చాంగ్‌కైషేక్ డల్లస్‌కు స్పష్టపరిచినట్లు తెలుస్తున్నది

చెస్టర్ బౌల్స్ అభిప్రాయం

ఈ వేళ ఇండియా రాయబారి చెస్టర్ బౌల్స్ న్యూఢిల్లీలో మాట్లాడుతూ ఫార్మోజా సమస్య యుద్ధానికి దారితీసేదికాదనీ అమెరికా శాంతికై ప్రయత్నిస్తున్నదనీ అన్నారు ప్రపంచవ్యవహారాల ఇండియన్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ ఆయన గర్భస్థశిశువు కొన్నాళ్ళుతప్పదని వర్షపాతం సర్వసాధారణంగా సంభవించుకోగల రాజ్యాలు ఎదురునిలిచాయనీ కాని వీటిమధ్య ఆటంకాలు ఇంకా ఉన్నాయనీ ఇబ్బందికరమైన స్థిరత్వాన్ని సాధిస్తున్నదనీ అన్నారు ఈనాడు ప్రపంచమంతా ఒకటిగా ఉంటున్నందున, నేను ముట్టుకోకు నామాలకాకి విధానం అసాధ్యంకనుక యిట్టిసేవస్తే ప్రపంచమంతా విపరీతస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు స్వతంత్రప్రజలే స్వతంత్ర ప్రజలను తయారుచేయగలరనీ ఇతరులకు స్వాతంత్ర్యం తేగలరనీ గాంధీజీఅన్నట్లు లక్ష్యసాధనకు అనుసరించేపద్ధతిఅత్యంతముఖ్యాంశమనీ చెస్టర్ బౌల్స్ అన్నారు (యు పి ఐ)

శ్రీకృష్ణ గాన సభ
(స్థాపితము 1932)
శ్రీ త్యాగరాజ మహోత్సవము 1955
1955 సం॥ మార్చి 6 నుండి 13 వ తేదీ వరకు
ప్రతాపగిరిజ్జోరిలో
ప్రతి రోజు 6-30 P.M.

కార్యక్రమము -
6 3-55 ఖాన్ సాహెబ్ బడెగులాంఅలీఖాన్ అండ్ పార్టి (హిందుస్థానీ గాత్రం)
7 3 55 యమ్ ఎల్ వసంతకుమారి అండ్ పార్టి
8-3 55 మధురైమణి అయ్యర్- లాల్‌గుడి జయరాం, మురుగభూపతి
9-3 55 జి కె రంగాచారి- లాల్‌గుడి జయరాం మురుగభూపతి
10-3-55 వల్లడం బి యన్ రాజన్ అండ్ బ్రదర్స్ ఫ్లూట్
11-3-55 ఘంటసాల వెంకటేశ్వర్‌రావు అండ్ అస్సోసియేట్స్
12-3-55 దేవకోట్టై నారాయణ అయ్యంగార్ అండ్ కల్యాణ కృష్ణభగవతార్, వీణ డ్యూయట్
13-3 55 గొప్ప ఆకర్షణ
1 కుమారి వసంత, సరస్వతి అండ్ పార్టిచే జాస్ సూచనుకళా సిస్టర్స్‌చే పదాలు
2 శ్రీమతి కె వసంతి అఖ్ బొంబాయి అండ్ పార్టిచే జాస్

రేట్లు - సీజన్ టికెట్లు - బి జి. రు 25/-,20/-,15/-,10/-
సీజన్‌కు రిజర్వేషన్ ఫీ రు. 1/-.
ప్రతిరోజుకు టికెట్లు - బి జి రు 10/-, 5/-, 3/-, 2/-.
బుకింగ్ -
అద్భుతనివాస్ హైదరాబాదు ఫోన్ నెం 4268
ఆర్ పద్మనాభన్, సికిందరాబాదు ఫోన్ నెం 7504
తాజ్‌మహల్ హోటల్, సికిందరాబాదు ఫోన్ నెం 7474

కోర్టు వార్తలు

హయిదరాబాద్, మార్చి 4

సోదరుని హత్యచేసినవారంపై హైకోర్టు అపీలు కేసు విచారణకు లీడర్ సెషన్స్ జడ్జి విధించిన యావజ్జీవకఠిన శిక్షను ప్రధాన న్యాయమూర్తి శ్రీపతిరావు పల్నిటికర్, జస్టిస్ నయాదత్ అలీఖాన్‌లతో కూడిన హయిద్రాబాద్ హైకోర్టు డివిజన్ బెంచి నిర్ధారణ చేసింది

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారము 1954 జనవరి 26వ తేదీన రాయచూరు జిల్లా కాల్లిగున్నూరు గ్రామంలో ముద్దాయి, పరారీలోఉన్న శివప్పతోకలసి తన సోదరుని హత్యచేశాడు సోదరుడు పొలంనుండి తిరిగివస్తుండగా వెనుక నుండి అతనినిపట్టుకొని కత్తితో పొట్టలో పొడవగా అతడు వెంటనే మరణించాడు మరణించినవాని భార్య కూడా అక్కడఉన్నది

మరో హత్యకేసులో తనతండ్రిని కత్తెతుపుతో చేసినందులకు మహబూబ్ నగర్ జిల్లా సెషన్సుజడ్జి మరణశిక్ష విధించబడిన అతనిని నిర్దోషిగా విడుదల చేయాలని ముద్దాయి యావజ్జీవ కారాగారశిక్షకు గురియైనాడు

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారము 1947 డిసెంబర్ 1వ తేదీన ముద్దాయి మహబూబ్‌నగర్ జిల్లా పాడుబండ గ్రామంలో, పొలంలో కిష్టప్పను గొడ్డలితో కొట్టి హత్యచేశాడు కిష్టప్పఅతని ఎంపుడుగ తైగాడంటూ తనపొలాన్ని నేద్యంచేసుకొనేది. ముద్దాయికి ఆమెకు కొన్ని ఆస్తిరాలు [illegible] ఉండేవి

తన సూటిగారిని హత్యచేసిన నేరానికి లీడర్ సెషన్సుజడ్జి యావజ్జీవ కఠినశిక్ష విధించబడిన శివరాం అపీలు అతని అపీలును హైకోర్టుతోసివేసింది

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారము ముద్దాయి కక్షతోగంతో బాధపడుతున్నప్పుడు అతనిమామ కంగారామ్ తనకుమార్తె బాబాబాయి అతనినుండి వేరుచేసి బీదర్ జిల్లా తూడ్‌గ్రామంలోని మరొకనికియిచ్చి వివాహం చేశాడు దీనివలన ముద్దాయి మామపై కోపం పెట్టుకొని 1953 సెప్టెంబరు 3వ తేదీన అతనిని హత్యచేశాడు.

నోటీస్

కీ॥ శ్రీ మునిసిపాల్టీ ఆఫీసు

[illegible]

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

జయ సం॥ఫాల్గుణ శు॥ ౧౨

శనివారము

నందికొండ ప్రాజెక్టు

నందికొండ ప్రాజెక్టు ప్రథమ పంచవర్షప్రణాళికలో చేర్చబడినట్లు తెలియవస్తున్నది. ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని సత్వరమే ప్రారంభించుటను గురించి మేమింతకుపూర్వమెన్నియో పర్యాయములు ప్రజాభిప్రాయాన్ని తెలియజేసి యుంటిమి. కాని అప్పుడు యితర కృష్ణానదిప్రాజెక్టులతో దీనికి లంకె వేయుటవల్లనైతేమి పురాతత్వ శాఖవారు నాగార్జునకొండ మునిగిపోవునని ఆందోళన పడుటవలన నేమి, శీఘ్ర ప్రభుత్వము వారు యెక్కువ ఆసక్తిని కనబరచకపోవుట వలననేమి నందికొండ ప్రాజెక్టునిర్మాణాన్ని సత్వరమే ప్రారంభించుటకు ఆదనుయేర్పడి యుండలేదు ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాల మధ్య డిజైను కట్ట యెత్తుమున్నగు సర్వవిషయములపై యే కాభిప్రాయం యెప్పుడో యేర్పడింది. హైదరాబాద్ ప్రభుత్వ పక్షాన ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణారావుగారు, ఆంధ్ర ప్రభుత్వ ప్రతినిధిగా గవర్నరు శ్రీ త్రివేది యీగా మధ్య [illegible]

[illegible] పని అతి త్వరలో [illegible] సుమారు రెండు నెలలలోగానే పునాది వేయబడునని హైదరాబాద్ శాసనసభలో పి డబ్ల్యు డి. మంత్రి డా॥ మేల్కోటే గారు వెల్లడించి, ఉన్నట్టి కొద్ది అనుమానాలనుకూడ దూరం చేసినారని చెప్పవలెను. మంత్రి గారు తెలియజేసినట్లు రెండు నెలలలో పని ప్రారంభము కాగలదని మేము ఆశిస్తున్నాము.

ఢిల్లీలో నందికొండ ప్రాజెక్టుపై చర్చలు జరిపి వచ్చిన ఆంధ్రరాష్ట్ర గవర్నరు శ్రీ త్రివేది, కర్నూలులో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ వివరాలు చర్చించుటకై ఉభయప్రభుత్వాలమధ్య చర్చలు జరుగగలవని చెప్పిరి. రెండు ప్రభుత్వాలు ఒకే ప్రాజెక్టు నిర్మాణాన్ని చేయుట ఇది మొదటిసారి కాదు. అందుచే యితరచోట్లవలెనే యిచట కూడ పనిప్రారంభించవచ్చును తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణములో మొదలు హైదరాబాద్ మద్రాసు ప్రభుత్వాలు న్నుయిప్పుడు హైదరాబాద్, మైసూరు, ఆంధ్ర ప్రభుత్వాలున్ను సహకారభావంతో పని చేయుచున్నవి. అందుచే జరిగే చర్చలు జరుపుతూ త్వరగా పని ప్రారంభించే నిర్ణయం చేయవలసియున్నది.

నందికొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించుటకు పూర్వం చేయవలసినపని మాచెర్ల రైల్వే స్టేషనుండి 13 మైళ్ళ రోడ్డు నిర్మాణము చేయుట. లేనిచో అవసరమైన వస్తువులు ప్రాజెక్టు ప్రాంతానికి చేరజాలవు ప్రాజక్టు నిర్మాణ ఫలితంగా ఆ ప్రాంతం అభివృద్ధి జెంది రవాణాసౌకర్యాలు అవసరం కాగలవు. అందుచే రోడ్డుతో పాటు మాచెర్లనుండి నందికొండవరకు రైల్వే లైను వేయుటమేలు హైదరాబాద్ నుండి నల్లగొండ మీదుగా మాచెర్లవరకు రైల్వే లైను వేయుటకు ప్రభుత్వ మిదివరకే ఆలోచిస్తున్నది. ఈ రెండు లైనులను త్వరగా నిర్మించే ప్రయత్నం గావించిన యెడల ఆ ప్రాంత అభివృద్ధియగుటే గాక నందికొండ నిర్మాణము కూడ అనుకున్న దానికన్న త్వరగా పూర్తి కావచ్చును. ఆంధ్రరాష్ట్రంలో నూతన ప్రభుత్వ మేర్పడగానే యీ కార్యక్రమానికి ప్రాముఖ్యమిచ్చి నిర్మాణం ప్రారంభించే యించవలసి యున్నది. కాంగ్రెస్ ప్రభుత్వము నందికొండప్రాజెక్టుకు అనుకూలంగా లేదని కమ్యూనిస్టులు ప్రచారముకూడ చేసియుండిరి. కాని ప్రజలు మోసపోలేదని సర్కారు బిల్లాల యెన్నికల ఫలితాలే తెలియజేస్తున్నవి.

విద్యా ప్రణాళికలో గాంధీజీ బోధనలు

దేశమంతటా ప్రవేశపెట్టడానికి ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 4

గాంధీజీ బోధనల్ని, దేశమంతటా విద్యాసంస్థలలో ఉపయోగించడానికి గాను ఒక ప్రణాళికను తయారుచేసే పనికం భారత ప్రభుత్వం త్వరలో [illegible] విడుదల చేయనున్నదని రాజ్యసభ కాగలదు.

భారత [illegible] ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెటల్స్, ఇక్కడ మార్చి 4 నుండి 5 వరకు జరుగు పోటీయందు ప్రదర్శనను ఏర్పాటుచేస్తున్నది (యు పి ఐ)

గాంధీ ప్రణాళిక ఉన్నతపాఠశాలలు, విశ్వవిద్యాలయ తరగతులకు మాత్రమే ఉండునని డా॥ శ్రీమతి వెల్లడించారు

ఇంజనీర్లలో నిరుద్యోగం

శ్రీమతి మరొక ప్రశ్నకు జవాబిస్తూ నిరుద్యోగ ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీల రిజిష్టరులప్రకారం 1954 సంవత్సరాంతానికి 857గురు ఇంజనీరింగు పట్టభద్రులు 363గురు డిప్లొమా హోల్డర్లు నిరుద్యోగులుగా ఉన్నారన్నారు 1955లో 3000మంది 56లో 3017మంది 57లో 3040మంది ఇంజనీర్లు తయారవుతారని అంచనా వేయబడింది డిప్లొమాహోల్డర్లు ఆ సంవత్సరాలలో వరుసగా 4020, 4410, 4550 మంది తయారవుతారు. సాంకేతిక నిపుణులు లేరని ప్రభుత్వం అనుకుండగా ఇంజనీర్లలో ఈ నిరుద్యోగానికి కారణమేమని ప్రశ్నించగా ఈ పట్టభద్రులు కొంత ప్రయోగాత్మక శిక్షణను పొందితేగాని ఉద్యోగాలు లభించవని శ్రీమతిఅన్నారు ఇంజనీర్లకు శిక్షణయిచ్చే సంస్థలతో ప్రభుత్వం పూర్తిగా సహకరించి పని చేస్తుందని ఆయనన్నారు

రైల్, ఖనిజ సంపద

సహజ సంపదలు, శాస్త్రీయ పరిశోధనామంత్రి శ్రీ శా- డి- మూలవ్యా ఒక ప్రశ్నకు జవాబిస్తూ సౌరాష్ట్ర, కచ్ఛ్, గుజరాత్‌లలోగల భూసర్వేల పరిశోధనకు పరిశీలన జరుగుతుందన్నారు పశ్చిమ బెంగాల్‌లో పెట్రోలియం పరిశీలనకు అమెరికాలో స్టాండర్డ్ వాక్యూం ఆయిల్ కంపెనీతో ఒడంబడిక చేసుకొన్నామన్నారు

కంథకం బీహార్, మద్రాసు, మైసూరు, నిజామ్‌కొండలలో ఉన్నట్లు తెలుస్తున్నదని, అక్కడ ఎంతమొత్తం లభ్యమయ్యేది యింకా అంచనావేయబడలేదని అన్నారు

రెవెన్యూమంత్రి ఎం. సి హ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ బీహార్, మద్రాసు, హైదరాబాద్ రాష్ట్రాలే ఆహారధాన్యాలపై అమ్మకపు పన్నును విధించినవని అన్నారు

హయిద్రాబాద్ మునిసిపల్ డిస్పెన్సరీ 1955 జనవరిలో 1562 మందికి క్రొత్తగా చికిత్సచేసింది ఇందులో ముందు 1,737మందికి చికిత్సచేసింది

దూరప్రాచ్యదేశాల సమస్య

రాయబారాలతో పరిష్కార మవుతుందని ఈడెన్

న్యూఢిల్లీ, మార్చి 4

బ్రిటిష్ విదేశాంగమంత్రి సర్ ఆంథోనీ ఈడెన్ నిన్న మధ్యాహ్నం యిక్కడ భారత పార్లమెంటు సమావేశంలో ప్రసంగిస్తూ కొద్ది రాబాలలో రాయబారాలతో దూరప్రాచ్య సమస్యలు పరిష్కారమవుతవని తాను ఆశిస్తున్నానని, దీనికి సంసిద్ధులు కావాలని అన్నారు

సర్ ఆంథోనీ తన ప్రసంగంలో శాంతి ప్రాంతాన్ని హెచ్చించి, ప్రపంచంలోని యుద్ధభయాన్ని తగ్గించడమే భారతదేశం, బ్రిటన్‌లయొక్క సామాన్య ఆశయమని అన్నారు

అణు లేక హైడ్రోజన్‌శక్తిని శాంతియుత వినియోగానికి గాను తమవిజ్ఞానాన్ని పంచుకొనడం ద్వారా మిత్రులకు సహకరించడానికి బ్రిటన్ సిద్ధంగా ఉన్నదని అన్నారు

భారత ప్రధాని రూపొందించిన సహజీవనపు పంచసూత్రాలను ప్రశంసిస్తూ ప్రపంచం శాంతియుతంగా జీవించాలంటే ప్రతిదేశం యితరదేశాల ప్రత్యేకతను గుర్తించాలన్నారు

ప్రపంచంలో నేడు పెద్ద ప్రజాస్వామ్యదేశమని ఆయన ఇండియాను ప్రశంసించారు

'సీటో'' ఆత్మరక్షణకే ఏర్పడిందనీ ఎవరిపైనా దెబ్బతీయడానికి కాదని ఆయన సభ్యులకు చెప్పారు. (యు పి ఐ)

లోహ పరిశోధక ఫౌండరీ పరిశ్రమలు

41 తేదీలలో ఢిల్లీలో గోష్ఠి

కొత్తఢిల్లీ, మార్చి 3

భారత దేశపు లోహపరిశోధక మరియు ఫౌండరీ పరిశ్రమల అభివృద్ధి పరచుటఆధునికం చేయుట విస్తరించుట గూర్చి చర్చలజరుపుటకు ఈనాడు [illegible] కొత్తఢిల్లీలో భారతదేశ [illegible]

[illegible] కాగలరు.

[illegible] ఇక్కడ మార్చి 4 నుండి 5 వరకు జరుగు పోటీయందు ప్రదర్శనను ఏర్పాటుచేస్తున్నది (యు పి ఐ)

ఇండియా సందర్శించిన విదేశీయులు

న్యూఢిల్లీ, మార్చి 4

రైల్వేమంత్రి పార్లమెంటరీ కార్యదర్శి పానవాజ్‌ఖాన్ లోక్ సభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ 1952-53 లో సందర్శకులవలన రు 2 5 కోట్ల విలువైన విదేశీ ఎక్స్ఛేంజి లభించినదన్నారు గత సంవత్సరం విదేశాలనుండి 39,333 గురు విదేశీయులు భారతదేశాన్ని దర్శించారు అందులో 9680 మంది అమెరికానుండి, 8707 గురు పాకిస్తాన్ నుండి, 7919 గురు బ్రిటన్‌నుండి, 3095 గురు సింహళంనుండి వచ్చారు

ఒరిస్సాలో పులుల బీభత్సం

గత సంవత్సరం 38మంది చంపబడుట

భువనేశ్వర్, మార్చి 4

గత సంవత్సరము బౌధ్ జిల్లాలో పులులచే ముప్పదిఎనిమిదిమంచందిపబడినారు ఈ సంవత్సరం మొదటి రెండు నెలలలో మరొకఆరుగురు ఈ జిల్లాలో పులులచే చంపబడినారు

ఒరిస్సా అసెంబ్లీలో నేడు డిప్యూటీ హోంమంత్రి ఈ సమాచారాన్ని తెలుపుతూ ప్రభుత్వం పులుల సంహరణకై తగుఏర్పాట్లు చేసిందనిఅన్నారు (యు. పి ఐ)

హైడ్రోజన్ బాంబు ప్రయోగానికి బ్రిటన్ సంసిద్ధత

లండన్, మార్చి 4

బ్రిటిష్ ప్రధానిసర్ విన్‌స్టన్ చర్చిల్ కామన్సుసభలోరక్షణపైజరిగే చర్చలో పాల్గొంటూ హైడ్రోజన్ బాంబు ఈ భూభాగాన్ని ఎదుర్కొంటే వెంటనే అమెరికానుండి దానికివిరుగుడుప్రయోగించబడుతుందన్నారు

భారతదేశ సందేశం

మనప్రగతిని బట్టి విదేశాలలో విలువ ఉంటుందని వివరణ

ఇందోర్, మార్చి 4

భారతదేశము నిరాయుధ రాజ్యతను అజ్ఞానాన్ని పరస్పర విద్వేషాన్ని జారిద్రాన్ని నిర్మూలించి సిద్ధనంపదలచుకుంటుంది శాంతి అహింసా సందేశాలకు విదేశాలలో ఇంకా ఎక్కువ విలువ వచ్చేటట్లు చేయగలదు అని భారతరిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ గత సాయంత్రం ఇక్కడ వారికి సమర్పించబడిన సన్మానపత్రానికి సమాధానమిస్తూ అన్నారు ఇందోర్ నగరమునిసిపల్ కౌన్సిల్ వీరికి సన్మానపత్రాన్ని సమర్పించినది

ప్రభుత్వం చేపట్టిన వివిధ స్కీములు అభివృద్ధి ప్రణాళికల ద్వారా దేశము కొద్ది సంవత్సరాలలో ఆర్థిక పారిశ్రామిక అభివృద్ధిని సాధింపగలదని దేశీయులు ప్రభుత్వకృషికి సహకారాన్ని ప్రోత్సాహాన్ని ఇవ్వాలని కోరారు. (యు పి ఐ)

దిబ్రూగర్ పట్టణ రక్షణ

కార్యక్రమాలలో విద్యార్థుల పాత్ర

దిబ్రూగర్, మార్చి 4

ఆరు పాఠశాలలు రెండు స్థానిక కళాశాలల విద్యార్థులు వారాంతపు ఆరు పండలముంది గత బుధవారం నుండి శ్రమదానంలో పాల్గొని దిబ్రూగర్ పట్టణరక్షణకై పూనుకొంటున్నారు. ఈపనిపూర్తి అయ్యేవరకు ప్రతి విద్యా సంస్థవారు వారానికి రెండురోజులు పనిచేయడానికై నిశ్చయించ బడినది (యు పి ఐ)

జిన్నా భవనం మౌంట్ ప్లజంట్

విక్రయాన్ని నిలుపుచేయవలసి [illegible]

[illegible] పెండెం

[illegible] ఆమె విదేశీయులకు [illegible] కేంద్రమంత్రి రావానమంత్రి మెహర్‌చంద్ ఖన్నా ఉత్తర్వు జారీ చేసినటుల తెలుస్తున్నది.

ఇతర కాండిడేట్ ఆస్తులతో పాటు దీనిని అమ్ముటకు బొంబాయి ప్రాంత సెటిల్‌మెంట్ కమీషనర్ ప్రకటన చేసి ఉండెను ఈఆస్తి జిన్నాసోదరి మిస్ ఫాతిమాజిన్నా పేరుపైకలదు. కాండిడేట్ ఆస్తి చట్టాన్ని అనుసరించి ఈమె కాండిడేట్ కరాలు (యు.పి ఐ)

మధ్య భారత్‌లో ప్రెసిడెంటుపర్యటన

ఇందోర్, సీముచ్‌లలో పౌర సన్మానాలు

ఇందోర్, మార్చి 4

ప్రెసిడెంటు డా॥ రాజేంద్రప్రసాద్ నిన్న మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో యిక్కడికి వచ్చినప్పుడు ఆయనకు ఘనస్వాగత మివ్వబడింది మధ్య భారత్‌లోని దక్షిణ ప్రాంతాలలో ఐదు రోజులపాటు పర్యటించే నిమిత్తం ఆయన యిక్కడికి వచ్చారు

ప్రెసిడెంటువెంట మధ్యభారత్ రాజప్రముఖ మహారాజ సింధియా ఉన్నారు

సాయంత్రం ఇందోర్ నగర మునిసిపాలిటీ ప్రెసిడెంటుకు దిబుస్‌బాగ్ మైదానంవద్ద పౌరసన్మానం చేసింది

ప్రెసిడెంటు చంబల్ ప్రాజక్టును సందర్శించి నిన్న ఉదయం సీముచ్‌కు రాగా మునిసిపల్‌కమిటీ పౌరసన్మానం చేసింది. తరువాత ప్రెసిడెంటు కేంద్ర రిజర్వు పోలీసులైన్సును పరిశీలించారు.

నగరం ఎంతోశోభాతీతంగా అలంకరించబడింది

అంధులు,వికలాంగులకు తోడ్పడండి

డాక్టర్ హెలన్‌కెల్లరు అభ్యర్థన

హయిద్రాబాద్, మార్చి 4

అంధులకు వికలాంగులకు అన్ని సౌకర్యాలను కలిగించాలని వారికి తోడ్పడాలని ఇక్కడి యానివర్సిటీ ప్రాంగణాన్లు మరియు విద్యార్థుల సమావేశంలో డాక్టర్ హెలన్‌కెల్లర్ కోరినది

అమెరికాయొక్క ఈఅంధ బధిరరచయిత్రి ఇప్పుడు భారతదేశం స్వతంత్ర దేశంకావున్న ఈ దేశపు సుర్జిడ్డివారు గూడా తాము స్వతంత్రులమైనామని గుర్తించాలని వారు అభివృద్ధికై అన్ని సౌకర్యాల పొందాలని తెలిపినది

ఆర్ట్సుకళాశాలప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్ ఎస్. వొరైస్వామి అధ్యక్షత ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన సోయినకు డాక్టర్ హెలన్ కెల్లర్ [illegible] మిస్ కెల్లర్ ఆర్ట్సుకళాశాల ఎమ్ ఎ తరగతిలో గల అబ్రాహామ్‌లింకోలన్ అను విద్యార్థికి ఈమె పరిచయం చేయబడినది తర్వాత ఈమె ఇంజనీరింగ్ కళాశాలకు వెళ్ళినది విద్యార్థులు వేసి కొన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చి వారికి సందేశాన్ని ఇచ్చినది (యు పి ఐ)

పశ్చిమ బెంగాల్ పోలీస్ వ్యయం

ప్రతిపక్షాల విమర్శ

కలకత్తా, మార్చి 4

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి సి రాయిను ఆంధ్రప్రదేశ్ చూడవలసినదిగా కోరారు

బడ్జెటుపై నాలుగురోజుల సాధారణచర్చకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ సంఘసంక్షేమంపై అన్నిరాష్ట్రాల కన్నా పశ్చిమబెంగాల్ ఎక్కువవ్యయపరుస్తున్నదని రాష్ట్రప్రభుత్వం పోలీస్ శాఖపై ఎక్కువ వ్యయపరుస్తున్నదని చేయబడే ఆరోపణ నిజమైనది కాదని తెలిపారు

పశ్చిమబెంగాల్‌లాంటి అభివృద్ధి పొందుతున్న రాష్ట్రానికి సమర్థమైన పోలీస్‌బలాన్ని కలిగిఉండవలసిన అవసరం కాదనికూడా వీరు అభిప్రాయపడినారు

ఎన్ ఎన్. ముఖర్జీ (కాంగ్రెస్) ప్రతిపక్షాలు కార్మిక ఉద్యమాల ఇతర దేశాలలోవలె శాంతియుతంగా నడిపిన పోలీసుబలాన్ని ఎక్కువపరుచవలసిన అవసరం ఉండబోదని అన్నారు. (యు పి ఐ)

హక్కులకన్నా విధులపట్ల శ్రద్ధ

భారతీయులు అనుసరింపవలసి ఉన్నదని సంపూర్ణానంద్

లక్నో, మార్చి 4

యు పి ముఖ్యమంత్రి డా॥ సంపూర్ణానంద్ భారతీయులు తమ హక్కులకన్నా తమ విధులనుగూర్చి ఎక్కువ శ్రద్ధతీసుకొని సంక్షేమానికి కృషిచేసే పక్షంలో మన సంస్కృతీ సాంప్రదాయాల అనుసరించి 1917 రష్యావిప్లవ ముద్వారా సాధించినదానికన్నా అధికంగానే సాధించుకొనవచ్చునని అభిప్రాయపడినారు.

నిన్న రాష్ట్రసర్వోదయ సమ్మేళనాన్ని ఆరోల్‌గ్రామంలో యు పి. [illegible] ఇది [illegible]

[illegible]

కోఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ

హైదరాబాద్, మార్చి 3

హయిద్రాబాదు కోఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ రిజిస్టరు చేయబడినది ఇది తక్కువ ఆదాయంగలవారికి ఇండ్లుకట్టుకొనుటకై సహకారపద్ధతిపై సహాయంచేయగలదు (ఎ ఎన్. ఎస్)

హైద్రాబాదులో జనన మరణాలు

జనవరి నెల వివరాలు

హయిద్రాబాదు, మార్చి 4

1955 జనవరినెలలో హయిద్రాబాదు మునిసిపల్ కార్పొరేషను పరిధులలో 762 జననాలు 421 మరణాలు రిజిస్టరుచేయబడినవి ఇదేనెలలో 7 కలరా 769 టైఫాయిడ్ 962మి స్ట్రీయా ఇనకులేషన్లు ఇవ్వబడినవి.

ఆరు కార్మిక సంక్షేమకేంద్రాలకు హాజరయిన పిల్లలసంఖ్య 437, దెబ్బతిన్నదిక్కులకు పాలు సరఫరాచేయబడినవి వైద్యసలహాల ఇచ్చుటకు కార్మిక క్వార్టర్లకు 694 సార్లు హెల్తువిజిటర్లు వెళ్ళినారు ఈనెలలో 1571 పిరికిపక్కలు చంపబడినవి (యు-పి-ఐ)

కూరగాయలు ఫలప్రదర్శనం

హైదరాబాద్‌కు నాలుగు ప్రథమ బహుమతులు

హయిద్రాబాద్, మార్చి 4

బొంబాయి లైనుల్లోగల విక్టోరియా గార్డెన్సులో జరిగిన కూరగాయలు, ఫలములు, పువ్వుల ప్రదర్శనలో హయిద్రాబాద్ రాష్ట్రానికి నాలుగు ప్రథమ బహుమతులు లభించినవి పశ్చిమ భారతఅగ్రి-హార్టికల్చరల్ సొసయిటీ ఆధ్వర్యంలో ఈప్రదర్శనం జరిగింది

హయిద్రాబాద్ వ్యవసాయశాఖకు ద్రాక్ష, నారింజలకుగాను మూడుప్రథమ బహుమతులు కెంపిక్షన్సు వచ్చినవి. సైఫాబాద్‌కు చెందిన శ్రీమతి ఎస్. సుందరరాజ్ మరోరకం ద్రాక్షలో ప్రథమ బహుమతి పొందినది.

శాసన సభా [అనర్హత నిరోధ] బిల్లు

హయిద్రాబాద్

శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీగోపాలరావు ఎక్కోటే నిన్న శాసనసభ [illegible] (అనర్హతా నిరోధక) బిల్లు 1955 ను ప్రతిపాదించారు.

ఆర్థిక మంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్ హయిద్రాబాద్ శాసనసభా (సభ్యుల వేతనాలు, అలవెన్సుల సవరణ) బిల్లు 1955 ను ప్రతిపాదించారు

మొదటి బిల్లు రాష్ట్ర శాసనసభ సభ్యత్వ అనర్హతను తొలగిస్తుంది. ఈ మంత్రి చీఫ్ పార్లమెంటరీ సెక్రటరీ, పార్లమెంటరీ సెక్రటరీ, పార్లమెంటరీ అండర్ సెక్రటరీ, చీఫ్ విప్, డిప్యూటీ చీఫ్ విప్, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్లు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నియమించే కమిటీల సభ్యులు శాసనసభ్యత్వానికి అనర్హులు అని పేర్కొని 151 చట్టాన్ని ఈబిల్లు రద్దుచేస్తుంది. ఈ బిల్లు దృష్ట్యా 1952 సభ్యుల వేతనాలు అలవెన్సుల చట్టానికి రెండవబిల్లు సవరణను సూచిస్తుంది

సిర్సిల్క్ కారికులకు తత్‌కాల సహాయం

మేనేజిమెంటుకు ట్రిబ్యునల్ ఉత్తర్వు

హైదరాబాద్, మార్చి 4

రిజిస్టరు చేయబడిన 550 మంది కార్మికులకు వారి వేతనాలలోనిసగాన్ని రెండుమాసాలకుగాను మొదటి సారిగా చెల్లించాలని సిర్సిల్కు లిమిటెడ్, (సిర్సూరు) యజమానులకు పారిశ్రామిక న్యాయస్థానం ఉత్తర్వు చేసింది. ఈ న్యాయస్థానం ఈ తాత్కాలిక సహాయాన్ని రెండుమాసాలకు మాత్రమే యివ్వాలని ఉత్తర్వుచేసింది

సిర్సిల్కు కంపెనీ కార్మికులకు, యజమానులకు వివాదంగా దీనిని ప్రభుత్వం పారిశ్రామిక ట్రిబ్యునల్‌కు నివేదించినది

రాఫిల్‌లో బహుమతి పొందినవారికి టీపార్టీ

హయిద్రాబాద్, మార్చి 4

కేన్సర్ హాస్పిటల్ సహాయార్థమై జరిపిన రాఫిల్‌లో గెలుపొందిన వారికి భారత సాంఘిక సేవాసంఘ హయిద్రాబాద్ శాఖ అధ్యక్షులు నవాబ్ మెహదీ నవాజ్‌జంగ్ నీలోఫర్ హోస్టిటల్‌లో మార్చి 6 వ తేదీన 5 గంటలకు టీపార్టీ ఇవ్వగలరు.

నోటీస్

ఎల్క్ట్రిక్ లైటింగ్ కంట్రాక్టు

శ్రీ టి హేమచంద్రగారు, ప్రొప్రైటరు సౌండు ఎలక్ట్రికల్ సామియా బజారు హైదరాబాదు-దక్కన్ మరియు శ్రీ బి బాలాజిసింగ్ గారు, సికింద్రాబాద్ ఇంజనీరింగు వర్క్సు, కింగ్సువే, సికింద్రాబాదు పేర మూసివేసిపోట్టిచే మంజూరుచేయబడినది సెక్యూరిటీకొరకు కంట్రాక్టర్లు తమ మువబుల్ ప్రాపర్టీ (Movable Property) నల్లగొండలో వున్నది ఆయిల్ ఇంజను, కాపర్‌వైర్ మరియు జనరేటర్ మొదలగునవి లాప్రకారము రిజిష్టరీచేయుచున్నారు పైఉదాహరింపబడిన ఆస్తి రిజిష్టరీ విషయములో ఎవరికైన ఏవిధమైన ఆక్షేపణ వున్నయెడల ఒక వారము రోజులలోగా హాజరు అయ్యి తమ డాక్యుమెంట్సుతో సహా ఆక్షేపణ అప్లికేషన్ పెట్టుకోగలరు యీ గడువు తరువాత లాప్రకారము రిజిష్టరీ చేయించబడును తదుపరి ఎవరిదైన ఏవిధమైన ఆక్షేపణ విచారించబడదు

(బి. వి. రాంనర్సింహారావు)

ప్రెసిడెంటు

సిటీమునిసిపాల్టి నల్లగొండ

పంట్రల్ రైల్వే అన్నపూర్ణా భోజన బోగీ

సుదరాను- ఢిల్లీల మధ్య వారము నకు మూడుసార్లు నడుస్తున్న నెం. 17 డౌన్ నెం 18 అప్ జనతా ఎక్స్‌ప్రెస్ బండ్లకు చేర్చబడిన అన్నపూర్ణా భోజనపు బండి 6 3-55 న ఢిల్లీనుండి బయలుదేరు ఎక్స్‌ప్రెస్ బండికిని 9-3-55 న సుదరానుండి బయలు దేరు ఎక్స్‌ప్రెస్ బండికిని తగిలించబడును తిరిగి నోటీసు జారీచేసేవరకు ఇది నిలిపివేయబడును



ఏజంట్లు:- మోహన్ లైట్ స్టోర్స్ ఏజన్సీ,
రవిశంకర్ నగర్, సాగర్ (M P)

నేటి రాత్రి నేటి రాత్రి

4 వ సంయుక్త వారం

అత్యద్భుత హాస్య చిత్రము

ఫిలిమ్‌ఆర్ట్స్‌వారి గొప్ప కానుక.

మిలాప్

తా॥ గీతాబాలి, దేవానంద్, కె. ఎన్. సింగ్.

నేడే చూడండి.

దిల్‌షాద్. ప్యారమౌంటు

హయిద్రాబాదు. సికింద్రాబాదు.

అటలు సమయములు తెలుపబడును, గమనించండి, కొంటి, కొంటి

(Cima) ఆల్ ఇండియా ఫిలిమ్ కార్పొరేషన్, రిలీజ్.



ఫార్మోజాపై నెహ్రూ-ఈడెన్ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 4

భారతప్రధాని నెహ్రూ, బ్రిటిష్ విదేశాంగమంత్రి సర్ ఆంథోనీ ఈడెన్‌లు రేపు కలిసి ముఖ్యంగా ఫార్మోజా సమస్యల్ని కడతర సమస్యల్ని చర్చించారు.

ఫార్మోజా సమస్యలో అమెరికా శీఘ్ర తీవ్రతరసమస్యలు చర్చకువచ్చినవని తెలుస్తున్నది. ప్రస్తుత పరిస్థితిలో రెండవ ప్రక్కనుండి సరియైన వయోత్పాదేమండా ఎక్కువ వ్యాపారం కావచ్చునని భావించబడింది.

పార్లమెంటులో చెణుకులు

న్యూఢిల్లీ, మార్చి 4

"మహారాజులు, శ్రీమతులు వట్టి పేరు పెద్ద వ్యక్తిత్వాన్ని చూపుతారు. ఒక స్త్రీ 50 పిండ్లవరకు వివాహము చేసుకోనకుండా వుంటే ఆమెను ఇంకా కుమారి అనే అంటారు. ఆమెను అలాపిలవడం అపహాస్యకరం. ఆమె కూడ అలాగ భావిస్తుంది"—శ్రీమతి రుక్మిణీ అరుండేల్,

"భారతదేశములో మూడో తరగతులున్నవి: విద్యావిహీనులు, విద్యావంతులు, సంస్కృతివరులు, విద్యావంతులు సంస్కృతివరులు అయితీరాలని లేదు. సంస్కృతివరులు ఒకోసారి విద్యావంతులవుతారు"

—శ్రీమతి రుక్మిణీ అరుండేల్.

"నిజానికి ఆర్థికమంత్రి బ్రహ్మచారులకు శిక్షపడ్డ వేయవలసింది" బిమల్ కుమార్ ఘోష్

"ఆర్థికమంత్రి యొక్క పద్దు ఎక్కువ గైకొనడంవలన నేను ఎక్కువ సమయాన్ని కోరుతున్నాను" భూపేశ్ గుప్త.

"ఆర్థికమంత్రి వి వి ప్రత్యేక వ్యక్తియా అని నేను అనుమానిస్తున్నాను" భూపేశ్ గుప్త.

"శైత్య [illegible]

"వార్షికం [illegible]

అంతర్జాతీయ హోమియోపతి మహాసభ

డిసెంబరులో కలకత్తాలో జరిగే సూచన

కలకత్తా, మార్చి 4

అంతర్జాతీయ హోమియోపతి సమితి భారతశాఖ ఏర్పాటుచేసే అంతర్జాతీయ హోమియోపతి మహాసభ వచ్చే డిసెంబరులో కలకత్తాలో జరుగుతుంది.

సింగపూర్‌లోని ప్రఖ్యాత హోమియోపతి ప్రాక్టీషనర్ డా॥ ఇ పి మెక్‌యాజర్ ఈ మహాసభకు అధ్యక్షతవహించవచ్చునని తెలుస్తున్నది.

శాసన సభ్యత్వానికి రాజీనామా

ప్రభుత్వ వైఖరికి నిరసనగా

నాగపూర్, మార్చి 4

మధ్యభారతదేశ విధాన సభలోని కాంగ్రెస్ మెజారిటీ పార్టీకి నియోజక వర్గంనుండి ఎన్నికైన ప్రజా సోషలిస్టు సభ్యుడు శ్రీలాల్ తన శాసన సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు.

ఒక పత్రికా ప్రకటనచేస్తూ తన నియోజకవర్గములోని ప్రజలు ముఖ్యంగా ఆదివాసుల ఇబ్బందుల విషయమై ఎన్నిసార్లు వివరించినా ప్రభుత్వము మూగది, చెవిటిది అయిందని పేర్కొన్నారు.

(యు పి ఐ)

ఆహార ధాన్యాల ధరల తగ్గుదల

లోక్‌సభలో ఆహారమంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 4

వ్యవసాయవస్తువుల ధరలు అనుకోకుండా తగ్గిపోకుండా నిరోధించడానికి ప్రభుత్వం చర్యలు గైకొనగలదని భావిస్తున్నట్లు [illegible]

తగ్గిపోవడంపై ఒక ప్రశ్నకు జవాబిస్తూ ఆహారధాన్యాలు, నూనెగింజలధరలలో సామాన్యమైన తగ్గుదల కనిపిస్తున్నదని, కాని ఈధరలు కొద్దిపోట్ల తప్పించి లాభంగానివిధంగా తయారు కాలేదని అన్నారు.

రైతులకు సహాయంగా ప్రభుత్వం ఆయా ప్రాంతాలలోనుతక ధాన్యాన్ని కొనవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారమిచ్చినదన్నారు.

ప్రభుత్వ వ్యాపారంపై ప్రభుత్వం అవలంబించే విధానాన్నిగురించి ప్రశ్నించగా పెద్దఎత్తున వ్యాపారాన్ని నిర్వహించేసంకల్పం ప్రభుత్వానికి లేదని ఆహారమంత్రి శ్రీశైక్ అన్నారు. అయినా ధరలు ముఖ్యంగా తిండిగింజలని పడిపోయినప్పుడు రైతులనుండి ఆహారధాన్యాలను కొనడానికి నిర్ణయించినదన్నారు.

ఆహారధాన్యాల ధరలు తగ్గినప్పటికి ఉత్పత్తి పప్పులధరలు అధికంగా తగ్గలేదని అనుకొంటున్నా ప్రభుత్వం ముతక ధాన్యాలబదులు కొనడం ద్వారాను, నూనెగింజలు, ధాన్యాలనుగుతులను సులభం చేయడంద్వారాను వ్యవసాయదారులకు తోడ్పడడానికి పూనుకొంటుంది.

క్రొత్తరకం వరి

అధికపంట నిచ్చేదుకు కనుగొన్న వైనం

హయిద్రాబాద్, మార్చి 4

హయిద్రాబాదువరిని జపాను వరితో క్రాస్ చేయడంవలన చక్కనిరకపు వరి తయారయినదని, యిది ఎక్కువ పంటనుయిస్తున్నదని అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది. హైదరాబాద్ ఎఫ్ ఎ ఓ అంతర్జాతీయ రైస్ కమిషన్ ద్వారా ప్రారంభించిన ప్రాజెక్టులో దాని చుట్టుప్రక్కల పెరుగుతోన్నది. దీనిలో ఏడు హయిదరాబాదు వరిరకాలు 9 జపాను రకాలతో క్రాస్ చేసి 20 రకాలు సాధించబడినవి. స్థానిక ప్రయోగశాలలలో ఇవి జరిగినవి.

రైస్ స్పెషలిస్టు శ్రీ ఎం ఎస్ నవర్ ఈ పరిశీలనలో నిమగ్నుడై హయిద్రాబాదువరికంటె మూడురెట్లెక్కువపంటనిచ్చే రకాన్ని రూపొందించారు. క్రొత్తరకాలు ఎక్కువపంటనివ్వడమేగాక చాల చక్కనివికూడ.

దేశ భవిష్యత్తు 'వర్తకులపై' ఆధారపడిఉంది

వైశ్యవిద్యార్థి వసతిగృహ వార్షికోత్సవములో పుట్టపర్తి ప్రసంగం

హయిద్రాబాదు, మార్చి 4

వైశ్య విద్యార్థి సమితి ఉపాధ్యక్షులు శ్రీ యం రాజయ్యగారి అధ్యక్షతలో వైశ్య విద్యార్థి వసతిగృహ వార్షికోత్సవంజరిగింది. ప్రధానవక్త శాఖాధ్యక్షులు శ్రీ పుట్టపర్తి శ్రీనివాసాచారిగారు. వివిధరంగముల లో నిష్ణాత విద్యార్థులకుబహుమతులర్పించి, విద్యార్థిదశ ఉత్సాహవంతమైన దనియు, పెద్దల సలహాలను మరియు ఆశయాలను శ్రద్ధాపూర్వకంగా నిర్వహించి సర్వతోముఖమైన సిద్ధిసాధించ గలరని పేర్కొనినారు. ప్రత్యేకముగా వర్తకుల యొక్క పాత్రను కార్యకలాపాలను వ్యక్తీకరించుచు, దేశముయొక్క ఔన్నత్యము యావత్తు వర్తకులపైనే యాధారపడియున్నదని తెలియజేసినారు. ప్రాచీనవర్తకులు తమ సమగ్ర సామర్థ్యమును మరియు అఖండదేశభక్తిని ప్రకటించి వర్తకము వ్యాపింపజేసినారు. ఖండఖండాంతరములలో వర్తకముచేసి తద్వారా భారతీయ సంస్కృతిని వ్యాపింపజేసి దేశముయొక్క శోభను ధ్వనింపజేసినారు. విదేశీయులచే పంపబడిన బంగారు నాణెములు నేటికి మనదేశమున గానవచ్చుచున్నవి. వర్తకులు కోట్లకొలది రూపాయలు సంపాదించి తద్వారా యావత్ ప్రపంచశాంతిని చేకూర్చగలరు కాని వ్యాపారవ్యాప్తి క్రమేణా పతనమొందినది. వ్యాపారమును వ్యాప్తింపజేసి తద్వారా తమ సంస్కృతిని ప్రకటించు ధీమంతులు నేటి వర్తకులలో గాన రావడంలేదని పేర్కొన్నారు. వ్యక్తి తన స్వీయశక్తి సామర్థ్యములను గ్రహించనంతవరకు అభివృద్ధి చెందుట దుర్లభం. వైశ్యులలో నష్టబుద్ధి యిందున్న సామర్థ్యములను మహాత్మాగాంధీగారు రేకెత్తించజేశారు. అక్కాలిమానమున్న [illegible]

[illegible] నహాయకారులగుదురని ఆశించుచున్నానని ఉపన్యాసము ముగించినమితి కార్యదర్శియగు శ్రీ రాధాకృష్ణగారి కృతజ్ఞతలతో సమావేశము సమాప్తిచెందెను."

రిటైరవనున్న రాష్ట్ర ఉద్యోగులు

వివరాలు సేకరింపబడుతున్నవని హోం మంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 3

ముఖ్యమంత్రికి మారుగా హోంమంత్రి డి జి విందూ హైదరాబాద్ రాష్ట్ర శాసనసభలో ఒకప్రశ్నకు సమాధానమిస్తూ ముప్పది సంవత్సరాల సర్వీసుతర్వాత తప్పనిసరిగా రిటైర్‌మెంటుకు ప్రభుత్వం ఇటీవల జారీచేసిన సర్క్యులర్‌కు అనుసరించి ఎంతమంది గజిటెడ్ నాన్‌గజిటెడ్ ఉద్యోగులు రిటైరవనున్నారో వివరాలు సేకరింపబడుతున్నవని అవి త్వరలోనే శాసనసభముందు ఉంచబడగలవని తెలిపారు.

1954 డిసెంబర్ వరకు ఎలక్ట్రిసిటీ సరఫరాకు సుమారు 77583011-8 జపాయా ఉన్నదని 1944 నవంబర్‌కు ముందు రాజభవనాలకు ఎలక్ట్రిసిటీ యూనిట్ ఒక్కంటికి నాలుగు అణాల స్థిర చొప్పున డియర్‌నెస్ సర్‌చార్జి శాఖ వసూలుచేయబడేదని తర్వాత నుండి మూడు అణాలు యూనిట్ చొప్పున డియర్‌నెస్ సర్‌చార్జి చేయబడుతున్నదని 1953 ఏప్రిల్ మొదటి తేదీనుండి, ఇతర పబ్లికువలెనే గాజు భవనాలకు ఆరుఅణాలు యూనిట్ చొప్పున వసూలు చేయబడుతున్నదని పి డబ్లు డి మంత్రి డా॥ మేల్‌కోటే తెలిపారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ పై జపాయా గడచిన పది పన్నెండు సంవత్సరాలనుండి వస్తున్నదని అది వసూలుచేయబడినదని తెలిపారు.

కార్మిక మంత్రి 1953-54 లో ముప్పది 1954-55 లో పది పారిశ్రామిక వివాదాలు పారిశ్రామిక న్యాయస్థానానికి నివేదింపబడినవని వీనిలో 31 నల్లగొండ జిల్లాలో ఇరిగేషన్ పనుల గూర్చి మొత్తం 39 ఇష్యూలు చేతిమీద ఉన్నవన్నారు. (ఎ.ఎన్ ఎస్)

సాహితీ బంధు బృందం

వరంగల్లు మార్చి 3

'వివిధ రచయితల రచనలు త్రోడీకరించి సంవత్సరమునకు వీరైనన్ని సంకలనములు ప్రచురించుట, పర్తిష్ణులైన యువరచయితలను తెలుగులోనికి తెచ్చుట' సాహితీబంధుబృందం యొక్క ధ్యేయాశయం. ఈఆశయసిద్ధికై బృందపక్షాన ప్రప్రథమంగా ఒక 'కథాసంకలనం' ప్రచురించేందుకు కార్యవర్గం నిర్ణయించుకుంది. ఏ నియమాలు చివరివరకు సంకలనం వెలువడుతుంది. కథలు తమరచనలుపంపి బృంద ఆశయసిద్ధిలో ఇతోధిక సహాయపడగలరని విశ్వసిస్తున్నాము.

కథలు గమనించవలసిన కొన్ని నియమాలు -

1 సంకలనమందు ప్రచురింపబడు రచనలు కేవలం తెలంగాణకు మాత్రమే పరిమితము. 2 పర్తిష్ణుత్రైనకథలు మాత్రమే రచనలు పంపవలెను 3 రచనలుపంపు వారితో మూలికి ఎక్కువకాకుండా పంపవలెను. 4, కాగితంపైన ఒకభాగమందుమాత్రమే తెలియునటుల వ్రాసిపంపవలెను 5 ప్రత్యేకముగా రచనలతోపాటు వ్రాసి పంపు వుత్తరంలోపూర్తి చిరునామా (విద్యార్థులైనచో విద్యార్థులమని, కానిచో ఇతర వృత్తి, వుద్యోగాలవారు అయినా వివరాలు) వుండవలెను. 6 రచనలుమార్చి 30వ తేదీ వరకు చేరవలెను. 7. రచనల నన్నుకొను అధికారము సంకలన సంపాదకవర్గమునకే కలదు. 8. రచనలు పంపవలసిన చిరునామా,

పి లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి సాహితీబంధు బృందం వరంగల్లు కళాశాల-వరంగల్లు

ఇండియన్ కాన్ఫరెన్సు ఆఫ్ సోషల్ వర్క్

హయిద్రాబాద్, మార్చి 4

ఇండియన్ కాన్ఫరెన్సు ఆఫ్ సోషల్ వర్క్ (హయిద్రాబాదు శాఖ) వార్షిక సర్వసభ్యసమావేశం మార్చి 27 వ తేదీన బజార్ హాల్‌లోని సిలోఫర్ ఆసుపత్రికి ఎదురుగా Kel లేడియం [illegible] జరుగును [illegible] ఆదివాసుల సంక్షేమానికి [illegible] కాలో మున్నవి.

చందాలు చెల్లించనివారు బకాయిలు చెల్లించి, నిర్కార్యదర్శిని శ్రీమతి ఎ. వహబుద్దీన్ కోరుతున్నది. నూతన సభ్యుల్ని చేర్చుకోవడానికి, పాతసభ్యులు చందాచెల్లించడానికి చివరి రోజు మార్చి 7.

లోకసభకు కాంగ్రెస్ విజయం

శ్రీ విల్లిపుత్తూరు నియోజకవర్గం నుండి ఉప ఎన్నిక

మద్రాసు, మార్చి 4

శ్రీవిల్లిపుత్తూర్ పార్లమెంటరీ నియోజకవర్గంనుండి లోక సభకు జరిగిన ఉపఎన్నికలో శ్రీ ఎస్ ఎస్ నటరాజన్ (కాంగ్రెసు) గెలుపొందారు. వుద్రాసు ముఖ్యమంత్రిగా శ్రీ కామరాజనాడార్ పదవీస్వీకారంచేసి లోకసభ సభ్యత్వానికి రాజీనామా యివ్వడంవలన ఈఉపఎన్నికజరిగింది. కాంగ్రెసు అభ్యర్థికి 84,402 ఓట్లు రాగా ఆతనితో పోటీచేసిన ప్రజా సోషలిస్టు అభ్యర్థి ఎస్ వి రహీంకు 21841ఓట్లు వచ్చాయి.

రఫీఅహమద్ ఖిద్వాయ్ నిధి

హయిదరాబాద్, మార్చి 3

బిహార్ కలక్టర్ బి ఎస్ శ్రీ కాంతయ్య డిప్టీకలక్టర్ తీసివేశారు మరియు డిప్యూటీకలక్టర్ సహాయముతో రఫీ అహమద్ ఖిద్వాయి స్మారకనిధికి తమ నివాళులు సేకరించారు.

(యు పి ఐ)

ప్రజాసోషలిస్టు అభ్యర్థి గెలుపు

లోకసభకు జరిగిన ఉపఎన్నికలో

కాన్పూరు, మార్చి 4

కాన్పూరు నగర [సెంట్రల్] నియోజకవర్గంనుండి లోక్‌సభకుజరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ శైల్ బిహారీ దీక్షిత్‌ను ఓడించి ప్రజాసోషలిస్టు అభ్యర్థి శ్రీరాజా రాం శాస్త్రి గెలుపొందారు.

నేటి రాత్రి నేటి రాత్రి

కత్తి చేతిలో పట్టుకొని పిల్లను చంపుటకు ప్రవేశించెను' కాని పిల్లనవ్వు అతనిలో మార్పు తెచ్చినది.

గూఢత్వము సందేహముతో గూడిన మొదటి తెలుగు చిత్రము.

అతను యెవరు?

(తెలుగు)

ఒకే పర్యాయము -

ప్యారడైజ్ కమల్

సికింద్రాబాదు. హయిద్రాబాదు.

ఆటలు సమయములు 3-0, 6-30, 9-30 గంటలు

డాడ్రి వరంగల్

6 వ సంయుక్తవారం.

రాగిణి చిత్రాస్

'అర్ధాంగి'

(తెలుగు)

దర్శకత్వం - పి. పుల్లయ్య.

సావిత్రి, నాగేశ్వరరావు, శాంతకుమారి, కుటుంబరావు.

సాగర్ రాజేశ్వర్

హయిద్రాబాదు. సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు, 2-30, 6-15, 9-30 గంటలు.

(Cima) రాజశ్రీ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

2 వ మహత్తర వారం

హరీశ్ ప్రొడక్షన్స్.

'డాకు-కీ-లడికీ'

అశోక్ టాకీస్ హైదరాబాద్

(Cima) రాజశ్రీ రిలీజ్.



చక్కెర ఫ్యాక్టరీ కార్మికుల నమ్మె తలంపు

ప్రభుత్వ హామీని అనుసరించి ఉపసంహరణకు నిర్ణయం

హయిద్రాబాద్, మార్చి 4

నిజాంషుగర్ ఫ్యాక్టరీ కార్మికులు మరియు మేనేజిమెంటు ఉద్యోగుల వివాదాన్ని ప్రభుత్వం పారిశ్రామిక న్యాయస్థానానికి నివేదించుటకు నిర్ణయించుటతో ఈ ఫ్యాక్టరీ కార్మికులు తలపెట్టిన సమ్మెను ప్రస్తుతానికి వాయిదావేయుటకు నిర్ణయించుకొన్నారని కార్మిక నాయకుడు ఎస్. బి. గిరి నేడు తెలిపాడు

ప్రభుత్వ ప్రతినిధి కార్మికుల ఇబ్బందులు విచారింపబడగలవని హామీఇచ్చాడని అందువల్ల తాము నూజా నిరసన దీక్షకు పూనుకొనడంలేదని శ్రీగిరి తెలిపాడు గత వారంనుండి నిరసనదీక్షలో ఉన్న ఇద్దరు కార్మికులు కూడా తమ దీక్షను వదలివేశారు మధ్యవర్తిత్వం ద్వారా కుదరే ఒప్పందాన్ని మేనేజిమెంటువారు అమలుపరచకపోతే తమదీక్షా విధానాన్ని నిర్ణయించుకొనగలమని గిరి తెలిపాడు

ఈ కార్మిక నాయకుడు నిన్నటిదినం హోంమంత్రి డి జి నింగూను కలిశాడు ముజ్దూర్ సభ కార్యకర్తలపట్ల పోలీసువారు నిరసనీక వైఖరిని అవలంబిస్తున్నారని నివేదించాడు

(యు పి ఐ)

మధ్యప్రదేశ్ బడ్జెట్

రు రెండుకోట్ల 80 లక్షల కొరత

నాగపూర్, మార్చి 4

మధ్యప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ బిజ్‌లాల్ బియానీ 1955-56 సంవత్సరపు బడ్జెటును సి. శాసన సభలో ప్రవేశపెట్టారు దీంలో కొత్తపన్నులేవీ చేర్చబడలేదు ఇది రెండుకోట్ల 82 లక్షల కొరతను చూపుతున్నది అంచనా వేయబడిన [illegible] లో

[illegible] నాలకన్నా ఈ కొత్త బడ్జెటులో రు. 4 20 కోట్ల వ్యయం ఎక్కువ చూపబడుతున్నది.

(యు- పి ఐ)

యోగవిద్యా ప్రదర్శనములు

హయిదరాబాద్, మార్చి 4

ఆరవతేదీ ఆదివారము సాయంత్రం 6 గంటలకు సికింద్రాబాద్‌లో రామ్‌గోపాల్ పేట్ (నల్లకుంట) లో శ్రీసంకట హనుమాన్ టెంపులు యందు శతయోగ్యతావత్రములు పొందిన యోగానన ప్రవీణ తిరుదాంకితులు శ్రీ నల్లగొండ రామచంద్రరావుగారి 84 యోగాసనములు, సూర్యనమస్కారములు వలురకములైన శరీర వ్యాయామములు ప్రదర్శించబడును 7వ తేది సోమవారం సాయంత్రం 5-10 గంటలకు హయిదరాబాదులోని ఇన్‌కంటాక్సు ఆఫీసు ప్రాంగణములో ఇన్‌కంటాక్సు కమిషనర్ గారి పెద్ద ఆఫీసర్ల సంస్థ యాజమాన్యం క్రింద వీరి ప్రదర్శనములు జరుగును ఇన్‌కంటాక్సు ఆఫీసు కమిషనరు శ్రీ వి ని, సుబ్రహ్మణ్యంగారు అధ్యక్షత వహింతురు-

కార్మిక సంక్షేమ కేంద్రాలు

హైదరాబాద్, మార్చి 4

మునిసిపల్ కార్పొరేషన్ వారు నిర్వహించే ఆరు కార్మికసంక్షేమ కేంద్రాలకు గత మాసంలో 427 గురు పిల్లలు వచ్చారు 70 మంది తల్లులకు పాలు, పరమాన్నము యివ్వబడింది, పాలుపిండిటర్లు కార్మిక క్వార్టర్సుకు 694 సార్లు వెళ్ళారు 370 మంది తల్లులు పిల్లలకు చిన్న చిన్న చికిత్సలు, పిల్లలకు స్నానాలు చేయించడం జరిగింది

కిద్వాయ్ స్థానంలో కాంగ్రెసు గెలుపు

బిహారాయిఖ్, మార్చి 4

రఫీఅహ్మద్ కిద్వాయి అస్తమయం వలన లోకసభకు జరిగిన ఉపఎన్నికలో ప్రజాసోషలిస్టుఅభ్యర్థి శ్రీ బద్రీదాత్ ఓడించి కాంగ్రెస్ పతాకానికి (కాంగ్రెస్) ఎన్నికయ్యాడు

తిరువాన్కూర్ కొచ్చిన్

ఏప్రిల్ నుండి న్యాయ కార్యవర్గ శాఖల విభజన

త్రివేంద్రం మార్చి 4

1955 ఏప్రిల్ మొదటితేదీనుండి కార్యవర్గ న్యాయశాఖలవిభజన ప్రారంభం కానున్నదని తిరువాన్కూర్-కొచ్చిన్ ముఖ్యమంత్రి పి గోవిందమీనన్ నిన్న పత్రికా సమావేశంలో వెల్లడిచేశారు

ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు పరిస్థితుల విచారించుటకు పేకమిషన్ ఏర్పరచబడుతుందని రెండు నెలలోగా ఈ కమిషన్ నివేదికను సమర్పించుతుందని వీరు తెలిపారు రాష్ట్రం అన్ని రంగాలలోను ప్రగతిని సాధించుటకు పారిశ్రామిక శాంతిని కాపాడాలని వీరు కోరారు పోలీసులు కార్మిక వివాదాలలో జోక్యం కలిగించుకొనరని హామీయిచ్చారు శాంతిభద్రతలకు భంగం కలిగిందనుకూడదని వివరించారు

(యు పి ఐ)

నర్ అంధోనీ ఈడెన్

బగ్దాద్‌కు ప్రయాణం

న్యూఢిల్లీ, మార్చి 4

బ్రిటిష్ విదేశాంగ కార్యదర్శి సర్ ఆంథోనీఈడెన్, ఆతని సతీమణి నేటి ఉదయం బగ్దాదుమీదుగా లండన్‌కు వెళ్ళిపోయినారు వీరికి పాలం విమానాశ్రయంవద్ద ప్రధానిజవహర్లాల్, శ్రీమతి ఇందిరాగాంధి, వి కృష్ణమేనన్, సర్ అశేజ్జాండర్, లేడీ క్లయిడ్ బస్ ప్రభుత్వ అన్నలోద్యోగులు వీడ్కోలిచ్చారు

విమానాన్ని ఎక్కుముందు ఢిల్లీలో తమకిచ్చబడిన ఆతిథ్యంపట్ల కృతజ్ఞత తెలిపారు బ్రిటిష్ విదేశాంగమంత్రి బగ్దాదులో ఒకరోజు ఆగ లక్షు-

[యు-పి-ఐ]

ఎస్. కె. బెనర్జీ

వాషింగ్టన్ శాసన సభ్యుల [illegible]

వాషింగ్టన్, మార్చి 4

కౌన్సిల్ జనరల్ ఎస్ కె బెనర్జీని వాషింగ్టన్ రాష్ట్రగవర్నర్ లాంగ్లీ వాషింగ్టన్ రాష్ట్రప్రతినిధుల సభ సెనేట్‌లో ప్రసంగించవలసిందని కోరారు

కౌన్సిల్ జనరల్‌ను లాంఛన పూర్వకంగా ఆహ్వానించి స్పీకర్‌కు, సెనేట్ అధ్యక్షుడికి పరిచయం చేశారు. శ్రీ బెనర్జీ భారత రిపబ్లిక్ అభివందనాన్ని వాషింగ్టన్ రాష్ట్ర శాసనసభ్యులకు తెలిపారు

శాసనసభ్యులనుద్దేశించి ప్రసంగించడానికి విదేశీయుణ్ణి ఆహ్వానించడం ఇది ప్రథమం.

పంచవర్ష ప్రణాళిక

అద్భుత విజయాల సాధిస్తున్నదని శ్రీప్రకాశ

అలహాబాద్, మార్చి 4

యు.పి. గవర్నర్ శ్రీ ప్రకాశ గవర్నర్ ఉద్యోగం వ్యర్థమైనదికాదని అన్నారు

పత్రికా ప్రతినిధులుచేసిన కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ పంచవర్ష ప్రణాళిక సంక్షేమ రాజ్య నిర్మాణానికై జాతిదేవట్టిన మహాప్రయత్నమని ఈప్రణాళిక అమలును చూచుచున్న వారు ఇది స్వరాజ్యాన్ని వాస్తవికత్వంగా రూపొందిస్తున్నదని దేశపు మారుమూలలలో ఉన్న ప్రజల అభివృద్ధికి తోడ్పడుచున్నదని చెప్పకతప్పదని అన్నారు

జరుగుతున్న కృషికి తగుప్రకారం లేకపోగా లోపాలుకనుగొనబడితే కొందరుగా చేసి చెప్పడం జరుగుతున్నదని అన్నారు వీరు (యు పి ఐ)

ఫి బవరిమాసంలో హెల్తు

మ్యూజియం (పబ్లిక్ గార్డెన్స్) కు 18,651 గురు సందర్శించారు

అఖిల హయిద్రాబాద్

పౌరక జన సేంద్రసంఘ విద్యార్థిని భాగ్యలక్ష్మి కోత్సవాలు మార్చి 6వ తేదీ ఉదయం 8 45 గంటలకు శ్రీ బొజ్జా నరసింహులు అధ్యక్షతలో జరుపబడిన తరగతుల సంఘ కార్యాలయంవద్ద జరుగుతుంది విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ (తుతి సంగం లక్ష్మీబాయమ్మ జ్యోతిరంభోత్సవం చేస్తారు.

మాజీ సైనికుల డిమాండ్లు

జనరల్ శ్రీ నగేశ్‌కు మెమొరాండం

హైద్రాబాద్, మార్చి 4

నిన్నటి దినం భారత సైన్యమునకు ప్రతిపాదింపబడిన సైన్యాధ్యక్షులు జనరల్ శ్రీ నగేశ్‌ను హైద్రాబాద్ మాజీ సైనికులసంఘ ప్రతినిధివర్గం కలసినారికి 16 అంశాలుగల ఒక మెమొరాండాన్ని సమర్పించినది తమకు ఎగ్జిక్యూటివ్, పోలీసు, ఆర్ టి డి ఆటవిక శాఖలలో ఉద్యోగాలు ఇప్పించబడాలని తుంగభద్ర ప్రాజెక్టు క్రిందను ఫతేనగర్ పద్దను భూముల అలాట్ చేయాలని వీరు కోరారు

ప్రభుత్వ క్వార్టర్లను ఆక్రమించుకొనిఉన్న మాజీ సైనికుల వాటిలోనుండి ఖాళీ చేయించరాదని మాజీ సైనికుల ప్రతినిధివర్గం కోరినది మాజీసైనికులకు "రిహబిలిటేషన్ ఫండ్స్" సృష్టింపబడాలని కూడా కోరింది ఈ ప్రతినిధివర్గం ఈ ప్రతినిధి వర్గంలో కర్నల్ బిడా అహసాన్ హుసేన్ ఖాన్ కర్నల్ తాజ్ అహమద్ ఖాన్‌లు కలరు వీరి ఇంటర్వ్యూ సమయంలో రిసెటిల్‌మెంట్ డైరెక్టర్ శేషాచారి బ్రిగేడియర్ కార్యదర్శులు కలరు జనరల్ శ్రీ నగేశ్ వీరి వాంఛితాల ఓపికతోవిని రాష్ట్ర ముఖ్యమంత్రితో ఇందలి అంశాల చర్చింపగలమని అన్నారు

(యు-పి-ఐ)

పాతమిల్లు కార్మికులపై కేసులు

ఉపసంహరించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని వివరణ

హయిద్రాబాద్, మార్చి 4

ప్రభుత్వం సాధారణ న్యాయపరిధిలో శాంతిభద్రతలకు భంగం కలిగించినందువల్ల దానికి పాతమిల్లు కార్మికులపై గత సంవత్సరం మార్చిలో పెట్టబడిన కేసులు ఉపసంహరించే ఉద్దేశంలేదని డిప్యూటీ హోంమంత్రి శ్రీనివాసరావు ఎఖలేకర్, అక్బర్ హుసేన్‌కు ప్రశ్నమూలకంగా సమాధానమిచ్చారు

పాతమిల్లు లేబర్ యూనియన్ నాయకుని కూండావని పోలీస్ స్టేషనుకు తీసుకొని వెళ్ళి ఫోటో తీసుకొన్న విషయం నిజమేనా అనిఅక్బర్ హుసేన్ అడిగాడు (ఎ ఎన్-ఎస్)

భూములు లేని వారికి భూములు

రాష్ట్ర భూదానయజ్ఞ సమితి కృషి

హైద్రాబాద్, మార్చి 4

హైద్రాబాద్ రాష్ట్ర భూదాన సమితి రాష్ట్ర విభాగాలలో భూములు మరికొన్నింటిని సేకరించి భూములులేని వారికి పంచిపెట్టబడినది

ఇబ్రాహీం పటణం తాలూకా చప్పలపల్లి గ్రామంలో మదన్‌లాల్ సుప్తా సమితికి 102 ఎకరాల భూమిని ఇచ్చాడు దీనిని 18 భూములు లేని కుటుంబాలకు లోకన్‌దాస్ మదన్ పంచిపెట్టారు ఈ పథకానికింది కుటుంబాలలో ఎనమిది హరిజన కుటుంబాలు కలవు చెన్నూరు తాలూకా గోదన్న పేట గ్రామంలో గోపాల్ రావుగారు 43 ఎకరాల భూమిని ఇవ్వగా ఇది 15 భూములు లేని కుటుంబాలకు పంచనైనది హైద్రాబాద్ జిల్లా కంచన్‌బాగ్ గ్రామంలో 150 ఎకరాల 30 హరిజన కుటుంబాలకు పంచబడినది ఇంకా ఇక్కడ 150 ఎకరాలు పంచిపెట్టబడవలసి ఉన్నాయి

జనగామ తాలూకాకు చెందిన కటకూరు బచ్చన్న పేట చేర్యాల లో అచ్యుత్ భాయ్ 300ఎకరాల భూమిని పంచిపెట్టారు

రాష్ట్ర భూదానసమితి కన్వీనర్ ఉమ్మెత్తల కేశవరావు భూములులేని వారికి భూముల పంచడంవల్ల గ్రామాలలో క్రొత్తజీవితం ఉత్సాహం కలుగుతున్నదని తెలుపుతున్నారు.

ఈ నెల 18వ తేదీన గాంధీభవన్‌లో భూదాన వర్కర్ల సమావేశం జరుగుతుంది అందు ఇప్పటివరకు సమితి చేసిన కృషి పరిశీలింపబడి భవిష్యత్ కార్యక్రమం సిద్ధం చేయబడగలదు

(ఎ-ఎన్-ఎస్)

పారిశ్రామికసంస్థలకు ఇచ్చినఅప్పులు

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలసమయంలో వెల్లడి

హైద్రాబాద్, మార్చి 14

కైలుళాభనుసూర్చి కె ని నారాయణరెడ్డి ఎమ్ ఎల్. ఎ అందించిన రిపోర్టును ప్రభుత్వం పరిశీలిస్తున్నదని దీనిలో చేయబడిన ఆరోపణలు విచారింపబడగా అవి సరియైనవికావని తేలినటుల నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ హెచ్ వెంకటరామారావు వేసిన ప్రశ్నకు డిప్యూటీ హోంమంత్రి శ్రీనివాసరావు ఎఖలేకర్ సమాధాన మిచ్చారు.

కె ని నారాయణరెడ్డి వేసిన ప్రశ్నకు డిప్యూటీ హోంమంత్రిజవాబిస్తూ ఈ సభ్యుడు తానే తన రిపోర్టు ప్రతులనుసమర్పించి చేశాడనిఅందలి విషయములు పరిశీలింపబడుతున్నవని 1945 నుండి కైళ్ళ పరిపాలనకు సంబంధించిన అన్ని విషయాలు ఇందుకలవు కావున ప్రభుత్వం దీనిపై తన అభిప్రాయాలను ఏర్పరచుకొని గాని సభముందు పెట్టవని సూచించారు.

అక్బర్ హుసేన్ వేసిన ప్రశ్నకు స్థానిక స్వపరిపాలనామంత్రి గోపాల్ రావు ఎక్బోటే సనత్‌నగర్‌లో 1130 ఇండ్లు అమీర్‌పేట్‌లో 795 ఇండ్లు పారిశ్రామిక గృహసమితి స్కీమును అనుసరించి నిర్మింపబడినవని సనత్‌నగర్‌లోని ఇండ్లకు ఇంకా నీరు విద్యుచ్ఛక్తి డ్రైనేజి సౌకర్యాలు కల్పింపబడుతున్నవి కావున అప్పుడే అవి కార్మికుల ఆక్రమణకు సిద్ధంగాలేవని అమీర్‌పేట్‌లోని 795 ఇండ్లలో 300 ఆర్ టి డి కి అమ్మబడినవని మిగతా 495 ఇండ్లకు అన్ని సౌకర్యాలు ఇటీవలనే పూర్తిచేయబడినవని అలాట్‌మెంట్ పద్ధతిపై అవి ఇవ్వబడగలవని తెలిపారు

ఆర్థిక వాణిజ్య పరిశ్రమల ఉపమంత్రి విరూపాక్షప్ప, శ్రీ హెచ్ వెంకటరామారావు అడుగగా ఆఖ్యాత్యాలపై అమ్మకంపన్ను కట్టించబడగలదా [illegible] డిప్యూటీ హోంమంత్రి శ్రీనివాసరావు ఎఖలేకర్, అక్బర్ హుసేన్‌కు జనవరివరకు చాదాపు [illegible] వసూలయినవని తెలిపారు

శ్రీ విరూపాక్షప్ప అక్బర్ హుసేన్‌కు ఇండస్ట్రియల్ ట్రస్టునిధి ఆల్వినిమెంటల్ మర్చెంట్సుకు ఎట్టి అప్పు ఇవ్వబడలేదని తెలిపారు అస్ బెస్టాస్ సిమెంట్ కంపెనీకు 768798 తాజ్ గ్లాస్ వర్క్సుకు రు 2182122 ఇవ్వబడినవి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తాజ్‌గ్లాస్ మర్చెంట్సుకు ఎట్టి అప్పుఇవ్వబడలేదు వర్తమాన ఆర్థిక సంవత్సరంలో అస్ బెస్టాస్ సిమెంట్ ప్రాడక్ట్సుకు రు 228227 ఇవ్వబడినది ఈ రెండు సంస్థలు నష్టంపైనే నడుస్తున్నాయి

గాడ్గిల్ కమేటి రిపోర్టును అనుసరించి వేతనములలో కరువు భత్యమును కలిపి చేయవలసినదిగా నాన్‌గజిటెడ్ ఉద్యోగుల సంఘం పెట్టుకొన్న మెమొరాండాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఈ ఉపమంత్రి తెలిపారు

(ఎ ఎన్.ఎస్)

కాందిశీకులకు ఓటుహక్కు

రాజ్యసభలో అనధికార తీర్మానానికి ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 4

1949 జూలై 25 తర్వాత ఇండియాకు వలసవచ్చిన కాందిశీకుల సందర్శనకు వచ్చే జనరల్ ఎన్నికల లోపల జనాభా లెక్కలలోనికి చేర్చాలని కోరుతూ శ్రీ బి కె ఘోష్ (పి ఎస్ పి) ప్రతిపాదించిన అనధికార తీర్మానాన్ని నేడు రాజ్యసభ ఆమోదించింది హోంమంత్రి పండిత పంత్ తదనుకూలంగా త్వరలో బిల్లుతెస్తామనీ లేకున్నా వచ్చే ఎన్నికల్లో కాందిశీకులు ఓట్లు వేయగలిగేట్లు ప్రభుత్వం తగుచర్యలు తీసుకుంటుందనీ హామీ ఇచ్చారు

ప్లాంటేషన్ కార్మికుల కార్మిక యూనియన్ హక్కులను మేనేజిమెంటు నిరోధిస్తున్న విషయమై విచారించేందుకుపార్లమెంటరీకమిటీని వేయాలని ఎన్ ఎన్. ముఖర్జీ (కమ్యూ) తెచ్చిన తీర్మానం ఓడిపోయింది ఏవిధమైన కంప్లెయింటు ప్రభుత్వానికి చేరకుండా ఇలాంటి కమిటీ వేయబడదని డిప్యూటీ కార్మిక మంత్రి తెలిపారు.

గోపిడి గంగారెడ్డి

24వ తేదీన అరెస్టు మరియు రిమాండ్

హయిద్రాబాద్, మార్చి 4

హయిద్రాబాద్ శాసనసభ పి ఎస్ పి సభ్యుడు గోపిడి గంగారెడ్డి ఐ పి సి 302 సెక్షన్‌ను అనుసరించి ఫిబ్రవరి 24వతేదీన జుడీషియల్ కస్టడీలోనికి తీసుకొనబడినాడు స్పీకర్ కె ఎన్ వైద్యనేడు ఈ విషయాన్ని హయిద్రాబాద్ శాసనసభలో వెల్లడిచేశారు ఇతనిఅరెస్టు మరియురిమాండ్ మార్చి ఆదిలాబాద్ అడిషనల్ జిల్లా మెజిస్ట్రేటునుండి తమకు లేఖ అందినదని వైద్యా తెలిపాడు

నిర్మల్ తాలూకా ధాని గ్రామంలో గత డిసెంబర్‌లో జరిగిన హత్యతో ఇతనికి సంబంధంగలదని పోలీసులు చార్జిషీట్ పైలు చేశారు వీరు యీలోగా అండర్ గ్రౌండ్‌కు పోవడం జరిగినది ఈ బడ్జెటు సెషన్‌లో ఒకరోజు వీరు హాజరయినారు

(ఎ ఎన్.ఎస్)

ఆంధ్ర ఎన్నికలు

మలబార్‌కు గుణపాఠం

కావాలని వాసుమీనన్

మద్రాస్, మార్చి 4

ఆంధ్ర ఎన్నికలు మలబార్‌కు గుణపాఠం కావాలని గాంధీజంలో విశ్వాసంగల ప్రజాస్వామ్య శక్తులు కమ్యూనిజాన్ని నిర్మూలించడంతో చేతులు కలుపాలని కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమేటి అధ్యక్షులు వాసుమీనన్ నేడు తెలిపారు

శ్రీ మీనన్ ఒకపత్రికా ప్రకటనలో టి నాగిరెడ్డి, ఎమ్. హనుమంతరావులాంటి ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు ఓటమి చెందడం ఆంధ్రలో కమ్యూనిస్టులకు పెద్ద దెబ్బ అని కమ్యూనిస్టులకు ఆంధ్రలో బలం పోయినదని వారికి పెట్టని కోటులని చెప్పబడే స్థానాలలోనే అపజయం పొందారని కమ్యూనిస్టుల అంచనాలు తలక్రిందులయినవని, వారు ఎంతప్రచారం చేసుకొన్నా ఆంధ్రలో అది ఫలించలేదని అభిప్రాయపడ్డారు

(యు-పి-ఐ)

బి. కె. నెహ్రూ

సూడాన్ ప్రయాణం

బొంబాయి, మార్చి 4

కేంద్ర ఆర్థిక మంత్రాంగ సహాయ కార్యదర్శి బి కె నెహ్రూ నేటి మధ్యాహ్నం ఢిల్లీనుండి బొంబాయికి వచ్చారు వీరు ఖార్తూమ్‌కు వెళ్ళుచున్నారు సూడాన్ ప్రభుత్వానికి ఆర్థిక బ్యాంకింగ్ విషయాలలో సలహా ఇవ్వగలరు భారత ప్రభుత్వం వీరిని సూడాన్ ప్రభుత్వ కోర్కెపై పంపుతున్నది వీరు నేటిరాత్రి సూడాన్‌కు వెళ్లుతారు (యు-పి ఐ)

పి-ఎస్-పి సభ్యునిపై అత్యాచారం

హైద్రాబాద్, మార్చి 4

నల్లగొండ ఎమ్. ఎస్ కె మిల్లు యూనియన్ ప్రధాన కార్యదర్శి కుల కర్ణిని గతవారం ఇతను నల్లగొండనుండి సర్దాబాద్‌కు వెళ్లుతుండగా కొందరు అసాంఘిక శక్తులు పైబడి కొట్టారని తెలుస్తున్నది

(ఎ-ఎన్-ఎస్)

హోలీ ఊరేగింపు

హయిద్రాబాద్, మార్చి 4

9 మార్చి 55 బుధవారము నాడు ఆర్యసమాజము కృష్ణగంజ్‌లో హోలీ పండుగ సందర్భమున ఈ కార్యక్రమము జరుపబడును

ఉదయము 7 గం 7½ కి దేవయజ్ఞము (బ్రహ్మయజ్ఞము "గంటు 8 కి ఓం పతాకారోహణము శ్రీ) పండిత వినాయకరావు విద్యాలంకార్ గారు వత్తవాణిజ్యము తి ద్వారా మధ్యాహ్నం గంటు 2 నుండి సమాజ మందిరము నుండి హోలీడోలేగింపు వెళ్ళును శ్రీ పండిత రామరత్న మాచార్యులుగారు గజారూఢులై ఊరేగింపును నడిపింతురు.

రేడియో

హైద్రాబాదు

411 0 మీటర్లు (730 కిలోసైకిళ్లు)

ఆదివారం మార్చి 6

ఉ॥ 6-50 *సుప్రభాత్ (రికా), 6 50 కార్యక్రమసమీక్ష, 7 00 వార్తా 7-15 శ్యామ రాగ కృతులు (రికా), 7 30 షేక్ మహబూబ్ గీతావళి, 7-45 నరళ్ సంగీత్ (ఎ-రి, 8-00 ఆం వా, 8 15 హిం వా 8 30 తపాల్ హుసేన్ ఖయాల్, 8-45 ఎఫ్ సి పాన్వార్ తుమ్రీ, ఫుజల్, 8 55 అభ్యుదయ నివేదిక - ప్రసంగం (హిందీ, 9 00 ఆరోగ్యోచ్చ-"ల్లకార్యక్రమం 9 45 బాలబిరోవం, 10-30 *ప్రసార సమాప్తి-

మ॥ 12-30 *ఆకాశవాణి (ఎ రి), 12 50 వా, 1-00 తపాల్ హుసేన్ ఖయాల్, 1 30 విరహవీథి (రికా) 1-50 వా, 2-00 ప్రసారసమాప్తి.

సా॥ 5 30 *తపాల్ హుసేన్ ఖయాల్, 5-45 ఎఫ్ సి పాన్వార్ దాద్రా, గీత్, 6-00 మరాటీలో కార్యక్రమము, 6 30 భావగీత్ (రికా), 6 40 స్థానికప్రకటనలు, 6 45 గ్రామీణ జానపదగీతాలు షేక్ మహబూబ్ 7-00 వా, 7—15 గానుసీను హైదరాబాదులో పొగాకువంట చీడ తెగుళ్ళనివారణ-ప్రసంగం వ్యవసాయదారులకు, 7 45 క వా, 8-00 మన భూమి సమస్యలు నీవు, న్యాయమైన నిస్తు, అత్యధికనీస్తు ప్రసంగం, 8 15 ఉప్పలపాటి అంకయ్య, 8 30 అభివృద్ధికి ప్లానింగ్ ప్రసంగం (ఢిల్లీనుండి రికా) 8 45 ఉప్పలపాటి అంకయ్య 9 00 ఆం వా, 9-15 ఉ వా, 9-15 'రసమయి' ఋగ్వేదములోని ప్రకృతి వర్ణన ప్రసంగం (ఎ రి) డా॥ పి—ఎస్-శాస్త్రి, 9-45 ఉప్పలపాటి అంకయ్య 10 30* ప్రసార సమాప్తి-

మార్చి 5 వ తేదీన జరుగవలసి యున్న 'ఇండి' బజార్‌రోడ్ పారంభోత్సవం ఆరోగ్యశాఖ డాక్టర్ మిస్ హెలెన్ కెల్లర్‌కు పోరనవ్వానం [illegible] వాయిదా పడింది

బొంబాయిమార్కెట్

బొంబాయి, మార్చి 4

పెంక	106	4 6
బంగారం	92	4 0
వనస్పతి	59-	6 0

వాడలిక్యోవ్యాపారాలు

గుబ్బాబుచ్చయ్యగారి

వెంకటేశం కమార్షియల్ ఏజంటు

(కర్నూలు సేట్లు)

హైదరాబాద్ 4 3 1955

120 శేర్ల వల్లఒక్కటికి రం

పత్తి	120 0-0 150 0-0
పెసర్లు	24 0-0 26 0-0
దొడ్డ బియ్యం	34-0-0 37 0-0
సింబ్లు	35 0-0 38 0-0
సాంబ్లుకొత్త	39 0-0 40 0-0
సాంబ్లు	50 0-0 55-0-0
నూకలు	22-0-0 26-0-0
గొట్టె బియ్యం	32 0-0 33 8 0
కందులు పెద్దవి	22-8-0 24 4-0
కందులు చిన్నవి	20-4-0 20-8 0
మినుములు	33 8-0 36 0-0
లంకలు	19-8-0 20-0-0
పెసలు	23-0-0 23-4-0
ఉలవలు	13 8-0 14-0-0
బెల్లం	25 0 0 31-0 0
తెల్లజొన్నలు	19-0-0 23 8-0
మిరప కాయలు	110-0-0 128-0-0
ఉల్లిగడ్డ కొత్తది	8-0-0 10-0-0
చింతపండు	28 0-0 35-0-0
తమలపాకులు	22 0-0
తెల్లనువ్వులు	50-0-0 58-0-0
ఇలాంతివలుకుచిన్నది (సం॥13)	31-8-0
బోధన్ శక్కరి (సం॥13)	86-12-0
ఆముదాలు	25 0-0 25 6-0
పెద్ద కందిపప్పు	31-0-0 32 0-0
చిన్న కందిపప్పు	26 0-0 27-0-0
శనగపప్పు	30-0-0
పెసరపప్పు	37-0-0 38-0-0
మినుపప్పు	51-0-0 52 0-0
లంకపిండి	28-0-0

16 శేర్ల మణుగు

గసగసాలు	7 8-0 7-14-0
మెంతులు	8-0-0 8-8-0
కోడి	3 8-0 4-0-0

12 శేర్ల మణుగు

అల్లం	7-0-0 7-8-0
యెల్లిగడ్డ	2 0-0 2-3-0
పల్కమానె	9 0 0 9-1-0

40 శేర్ల మణుగు

నెయ్యి	100-0 0 110-0-0

ఈ ప్రకారము తూకాలు అయినవి ధరలు వ్యాపారంలోనివి గిట్టినవర్తకులు వచ్చినవి. [illegible]

న్యూయార్క్ వత్తి

న్యూయార్క్ మార్చి 4

ప్రారంభం	34 02
ముగింపు	34 91

నేటి రాత్రి నేటి రాత్రి

గొప్ప కావ్యములు వ్రాసిన ఒక సామాన్యమైన పురుషుని చరిత్ర

సన్‌రైజ్ పిక్చర్స్

'కవి'

తారలు నళినీజయవంత్, భారత్ భూషణ్, ఓంప్రకాశ్.

ఒకే పర్యాయము

ప్రభాత్ హైద్రాబాద్. చిత్రా సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు - 3-15,6 -30, 9-30 Koll

రాజ శ్రీ రిలీజ్;

Cima

అనాదులకు స్థానము లేనటువంటి సంఘము యొక్క తీర్పును ఒప్పుకొన వద్దు

వినోదములో ఖ్యాతిచెందిన చిత్రము.

అశోక్‌కుమార్ ప్రొడక్షన్సు వారి

"సమాజ్"

తారాగణం అశోక్‌కుమార్, ఉషాకిరణ్, అనూప్‌కుమార్.

దర్శకత్వము - వసంత్ జగ్లీకర్.

సంగీతము అరూన్‌కుమార్.

త్వరలో

మీ అభిమానథియేటరులలో విడుదల.

Trupix మ్యూజికల్ ఫిలిమ్స్ రిలీజ్.

యోగాసనాలకన్నా ఈ కొత్త బడ్జెటులో రు. 4 20 కోట్ల వ్యయం ఎక్కువ చూపబడుతున్నది.

(యు- పి ఐ)

మహాకవి కాళిదాస స్మారక చిహ్నం

ఆంగ్లంలో షేక్స్‌పియర్‌ను గురించి ఎలా పరిశోధనలు జరిగాయో అదేపద్ధతిని మహాకవి కాళిదాసును గూర్చి పరిశోధనలు జరిపేందుకు ఒక స్మారక సంస్థను ఏర్పాటు చేయాలని మధ్యభారత్ మాజీ ముఖ్యమంత్రి గోపీకృష్ణ విజయ వర్గీయ మరో అనధికార తీర్మానం తెచ్చారు దీనిపై చర్చసాగుతుండగా యీ చర్చ తిరిగి శుక్రవారానికి వాయిదా పడింది (యు-పి-ఐ)

EDITED PRINTED AND PUBLISHED BY N NAROTHAM REDDY M.A. FOR THE GOLKONDA PUBLICATIONS LTD., AT GOLKONDA PRESS, SYDENHAM.